


సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 3 జనవరి 2024 పేజీలు 12



**General English**

**SI of Police Mental Ability**

# లక్ష్యం-2024

## కొత్త సంవత్సరం
## సాధించాల్సిన లక్ష్యాలు









# కొత్త సంవత్సరం...సాధించాల్సిన లక్ష్యాలు

**కాలం చెక్కిలిలో మరో సంవత్సరం కరిగిపోయింది. ఇంకో సంవత్సరం బోనస్‌గా వచ్చింది. కాలం కరిగి పోయినప్పడల్లా ఒకలాంటి భయం వేస్తుంది. ఎందు కంటే కాలం తిరిగిరాదు కనుక. మరి గత కాలంలో అంటే గత సంవత్సరంలో మనం ఏం చేసాము? ఎలాంటి జీవితాన్ని గడిపాం? రాబోయే కాలంలో మన జీవితాన్ని ఎలా మలచుకోగలం? అన్న విషయం పై దృష్టి పెట్టాల్సి ఉంది.**

ముఖ్యంగా ఉభయ రాష్ట్రాలలోని నిరుద్యోగ యువతకు 2023 సరిగ్గా కలసిరాలేదు. నిజానికి 2023 సంవత్సరం అంతా ఇరురాష్ట్రాల యువత ఒకరకమయిన ఆందోళనతోనే గడిపారు. తెలంగాణాలో నోటిఫికేషన్లు వచ్చి ఉండి కూడా, పరీక్షలు నిర్వహించలేని పరిస్థితులు, ఇక ఆంధ్రాలో నోటిఫికేషన్లు వెలువడకపోవటం అనే స్థితి వల్ల నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగింది. ఆంధ్రాలో విచిత్రంగా డిసెంబరు 2023 చివరలో నోటిఫికేషన్లు అన్నీ ఒకేసారి విడుదల అయ్యాయి. దీనితో ఉద్యోగార్థులు ఒకలాంటి తికమకకు లోనవుతున్నారు. ఉద్యోగాలకు అన్ని నోటిఫికేషన్లు కొద్ది రోజుల తేడాతో వెలువడటం వల్ల ఏ జాబ్‌కి దరఖాస్తు చేసుకోవాలో అర్థం కాని ఆందోళన పరిస్థితి. రాకపోతే నోటిఫికేషన్లు ఒక్క సారి కూడా రావు. వస్తేనో అన్నీ ఒకేసారి వెలువడ తాయి. ఇలా రావడం వెనుక ప్రయోజనం ఏమి ఆశిస్తారో తెలియదు కానీ, మొత్తానికి నోటిఫికేషన్లు వెలువడినాయి.

ప్రస్తుతానికి, నోటిఫికేషన్లు వెలువడి, పరిక్షలు జరగక, కొన్ని తేదీలు ప్రకటించి, మరికొన్ని తేదీలు ప్రకటించక ఒకరకమయిన అయోమయ పరిస్థితిని ఉభయరాష్ట్రాల ఉద్యోగార్థులు ఎదుర్కొంటున్నాయి. పోటీ పరీక్షల ప్రిపరేషన్ ప్రారంభించి, పరిక్ష రాసి, ఉద్యోగ సాధన చేసి... అనే ఈ మూడు దశలు దాటటా నికి సంవత్సరాలు పట్టడం దురదృష్టకరం.

**2024 కొత్త ఆశలు :**

తెలంగాణాలో అనూహ్యరీతిలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ గద్దెనెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు టి.ఎస్.పి.ఎస్.సి.ని ప్రక్షాళన చేయడం ప్రారంభించారు. గవర్నర్‌ని కూడా రంగంలో దించారు. జనవరి మొదటి వారం (2024)న జరగవలసిన గ్రూప్-2 పరీక్షను కూడా రద్దు చేసారు. కనుక కొత్త తేదీలు ప్రకటించవలసి ఉన్నది. అలానే గ్రూప్-1కి కూడా (2 సార్లు ప్రిలిమ్స్ నిర్వహించిన వాటికి) కొత్త తేదీలు వచ్చే అవకాశం ఉన్నది. పరిక్షలు జరిగి ఉద్యోగాల సాధనకు ఎంతగానో నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరం లోనయినా తమ ఆశలు నెరవేరాలని వారు బలంగా కోరుకుంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువత పోరాడంగా, పోరాడంగా చివరకు అది కూడా సంవత్సరం చివరకు నోటిఫికేషన్లు వచ్చాయి. అత్యధికంగా ఉద్యోగార్థులు పోటీ పడే గ్రూప్-2, గ్రూప్-1లు వెలువడినాయి. ఇంకా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లకి కూడా ఉద్యోగ ప్రకటనలు వెలువడినాయి. గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షను ఫిబ్రవరి25, 2024న తప్పకుండా నిర్వహించ నున్నట్లు ఎ.పి.పి.ఎస్.సి. ప్రకటించింది. ఈ ప్రిలిమ్స్ దిశగా ఉద్యోగార్థులు గట్టిగా సన్నద్ధమవు తున్నారు. ఒక ఉద్యోగం వందల జీవితాలను మారు స్తుంది. కనుకనే ప్రభుత్వ కొలువులకు అంత డిమాండ్.

సరే, వెనకో, ముందో రెండు రాష్ట్రాలలో గ్రూప్స్‌కి చెందిన మరియు మరి ఇతర నోటిఫికేషన్లు కూడా వచ్చి ఉన్నాయి. ఇపుడు మనం చేయవలసిన కర్తవ్యం ఈ కొత్త సంవత్సరానికి ప్రధానంగా ఓపిక తెచ్చుకొని ప్రిపేర్ కావడం. ఫ్రెషర్స్‌కి ఇబ్బంది ఉండదు. నూతనోత్తేజంతో ఉంటారు. సీనియర్స్ మాత్రం కొద్దిగా ఓపిక తెచ్చుకోండి. రణమో, శరణమో అన్న చందాన ప్రిపేర్ అవ్వండి. సంవత్సరాలు గడుస్తున్నాయి. వయసులు అయిపోతున్నాయి. జాగర్తగా, మెంటల్ బ్యాలెన్స్‌తో ప్రిపరేషన్ చేయండి. మన ప్రయత్నం మనం చేద్దాం. అది కూడా నిండుగా చేద్దాం.

తెలంగాణాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువతలో మళ్ళీ ఆశలు మొలకెత్తాయి. ఆ దిశగా ఉద్యోగార్థులు ప్రిపరేషన్ చేస్తున్నారు. గవర్నమెంట్ కొలువు కావాలనే గట్టి పట్టుదల వారిలో ఉన్నది. ఈ 2024లో నిరుద్యోగ యువత అందరికీ మంచి జరగాలి. ప్రభుత్వాలు కూడా ఎన్నికలప్పుడే నోటిఫికేషన్లు కాకుండా తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లాగా వార్షిక ఉద్యోగాల కాలెండర్‌ను ముందే ప్రకటించాలి.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ. దాని మెకా నిజం దాని కుంటుంది. ప్రభుత్వం ద్వారా ఖాళీ లను తెప్పించుకొని, నిరుద్యోగ యువత కొర కు ఉద్యోగాలు నింపు తుండాలి. ఉభయ తెలుగురాష్ట్రాల ఉద్యోగార్థులు మరీ మరీ కోరేదే మంటే దయ చేసి జాబ్స్ కాలెండర్ ను విడుదల చేయాలి. ఇలా చేస్తే ఉద్యోగార్థులు ముందు గానే గవర్నమెంట్ కొలువులకు సమాయత్తం అవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇష్టం లేని వారు వేరే వృత్తుల్లోకి వెళ్ళిపోతారు. నాన్చుడు ధోరణి ఉండదు. విషయం క్లియర్‌గా, స్పష్టంగా ఉండాలి. దేశవ్యాప్త నియామకాల సంస్థ యు.పి.యస్.సి. కాలెండర్ ఇచ్చి ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తున్నప్పుడు రాష్ట్రాల సర్వీస్ కమి షన్‌లు అదే పనిని చేయడానికి ఎందుకు కష్టపడుతు న్నాయో అర్థం కాదు. చిత్తశుద్ధి ఉండాలి.

**ప్రిపరేషన్‌ని కంటిన్యూ చేయండి :**

తప్పదు. ప్రిపరేషన్ చేయవలసిందే. మనకు చేతనయిన పని ఇది. కనుక ప్రిపరేషన్ చేద్దాం. అవకాశం వచ్చింది. పరిక్ష రాద్దాము. తరువాత సంగతి తరువాత. ముఖ్యంగా తెలంగాణాలో యువత చాలా ఓర్పు పట్టారు. ఇంకా కొద్దిగా ఓర్పు కావాల్సిందే. నూతన ప్రభుత్వం టి.ఎస్.పి.ఎస్.సి. ప్రక్షాళన చేపట్టింది. కనుక మనకు మంచిరోజులు వచ్చినట్లేనని గుర్తించండి. అందుకే ప్రిపరేషన్ అనే ప్రక్రియని గాడిన పెట్టాలి. ఎట్టి పరిస్థితుల్లోను జాబ్ కొట్టి తీరాలి. ఎ.పి.లో నోటిఫికేషన్‌లు వచ్చాయి కనుక ఏ పరీక్షకి ప్రిపేరవ్వాలో ముందే మనసుని స్థిరపరచుకొని దానిమీదే దృష్టి పెట్టి జాబ్ కొట్టాలి.

**ఒక ఫ్యాకల్టీ - ఒక మెటీరియల్ :**

పదిమందిలో పడిన పాము చావదు అన్నట్లుగా మనం తెల్లారిలేస్తే రకరకాల యూట్యూబ్ వీడియోలు, మెటీరియల్‌లతో ప్రశ్నార్థకం అవుతున్నాం. పదిరకాల యూట్యూబ్ వీడియోలు, మెటీరియల్స్ చదవడం వల్ల, చూడడం వల్ల గందరగోళం తప్ప ప్రయోజనం ఉండదు. ఒక గురువుని నమ్మండి, ఒక మెటీరియల్‌ని చదవండి. చదివేది క్షుణ్ణంగా చదవండి. అర్థవంతంగా చదవండి. రకరకాల పుస్తకాలతో ఆగమాగం అవ్వద్దు. ఉద్యోగ సాధన అనేది సవాళ్ళతో కూడినది. ప్రిపరేషన్ చేసేటపుడు ఒక్కసారి అమాంతం ఆత్మవిశ్వాసం తగ్గిపోతూ ఉంటుంది. చిరాకు వస్తుంది. కానీ మెల్లగా దానినుండి బయటపడాలి. కొన్ని మోటివేషన్ వీడియోలు, మనమున్న క్లిష్టమయిన పరిస్థితులను ఒక్కసారి ఊహించుకోండి. మళ్ళీ లక్ష్యం జర్రిగొడ్డు పాకినట్టు పాకుతుంది. మళ్ళీ ఛార్జ్ అవుతాం. చదవడం మొదలు పెడతాం. నేను గట్టిగా చెప్పేదేమంటే మీ ప్రిపరేషన్ మొత్తంలో మీరు ఒక యుద్ధం చేసే సైనికుడు. శత్రువును ఓడించేవరకు యుద్ధం చేయవలసిందే. గెలవవలసిందే. అందుకు ఆయుధాలు మంచి పుస్తకాలు, మంచి గైడెన్స్.

ఒక్కసారి మన లక్ష్యానికి మన మనస్సుకి- సహకరించని శరీరానికి మధ్య ఘర్షణ జరుగుతూ ఉంటుంది. మంచి అలవాట్లతో శారీరక బాధను అధిగమిస్తూ మనసుని లక్ష్యానికి దగ్గరగా జరపగలిగితే అనుకున్నది సాధించగలం. మనలో కొంతమంది 'ఆ!, ఎక్కడ చదువుతాం.' అని ఆరంభదశలోనే చేతులెత్తేస్తారు. ప్రిపరేషన్‌లో దిగితే కదా తెలిసేది. ఒడ్డున నిలబడి నోటి కొచ్చినట్లు మాట్లాడుతారు. కానీ మీరు గమనిం చారో లేదో, ప్రిపరేషన్‌లో మనం మునిగి తేలుతున్నపుడు ఆ ఆనందాన్ని అనుభవించగలం.

**రిమెంబర్ :**

ప్రస్తుతం పోటీ పరీక్షల్లో మూడు రకాలయిన ప్రశ్నలను అడుగుతున్నారు. వానిలో ఒకటి రిమెంబర్ ప్రశ్న. అంటే డైరెక్టుగా అడిగే ప్రశ్న. మెమరీతోటి దీనికి జవాబు గుర్తించగలం. ఒకరకంగా రిమెంబర్ ప్రశ్న చాలా ప్రమాదకరం. ఎందుకంటే తెలిస్తేనే జవాబు గుర్తించగలం. లేకపోతే బిట్టు పోయిద్ది.

**అండర్‌స్టాండ్ ప్రశ్నలు :**

ఇది విషయ అవగాహనకు సంబంధించినది. కాన్సెప్ట్ బేస్డ్ ప్రశ్నలు. మనం చదివే సబ్జెక్టును లోతుల్లోంచి అవగాహన చేసుకుంటేనే వీటికి జవాబు గుర్తించగలం.

**అప్లికేషన్ ప్రశ్నలు :**

వీటినే అప్లయి ప్రశ్నలు అంటాం. అంటే 'ఎ' నిజం, 'ఎ,బి' నిజం, 'ఎ,బి,సి,డి' నిజం... ఇలా అడిగే ప్రశ్నలు. ఈ మూడు రకాల ప్రశ్నలను మనం అవగాహన చేసుకుంటే గానీ ప్రిపరేషన్ పద్ధతిని మార్చలేం. అలా కాక 'చదివేసి, అక్కడ అడిగే ప్రశ్నలకు ఏదో ఒకటి పెడదాం, జాబ్ వస్తే వస్తది' అనేది నమ్మవద్దు. ప్రిపరేషన్ వ్యూహాలను మార్చండి. అపుడు మన ప్రిపరేషన్ సులువవుతుంది.

**2024 :** మీ జీవితాల్లో స్థిరత్వం నింపాలి. తద్వారా ఆనందం నింపాలి. మీరనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. సర్కారీ నౌకరీని సాధించాలి. దానిద్వారా మీకు 62 సంవత్సరాలు వచ్చే వరకు జనాలకి సేవలు చేయాలి. ఉద్యోగం సాధించిన తర్వాత ఆ జాబ్‌లో లంచాలు తీసుకోవద్దు. వాటికి అలవాటు వడొద్దు. ఊరికినే వచ్చిన డబ్బులు మనకు బాగుండొచ్చు. సంతోషాన్ని కలిగించవచ్చు. కానీ ఆ డబ్బులు మీకు ఇచ్చిన వారి చేతులలోని నరాలను చూడండి. అవి ఎంత ఎర్రగా ఉంటాయో! వాళ్ళ కళ్ళల్లోని జీరను చూడండి. అవి ఎంత ఎర్రగా ఉంటాయో. రక్తాన్ని ధారబోసి సంపాదించిన డబ్బులవి. కనుక పైసా తీసుకోవద్దు. ప్రజలకి ఉపయోగపడాలి. ప్రజలను మార్చాలి. వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అప్పుడే మీరు సాధించిన జాబ్ యొక్క సార్థకత. నేను గమనించాను. నావద్ద చదువుకున్న వారు నేడు మంచి మంచి జాబుల్లో ఉన్నారు. వ్యవస్థను మార్చే పనిలో ఉన్నారు. వ్యవస్థను జనాల వద్దకు తీసుకెళ్ళేవారున్నారు. కానీ కొంతమంది చాలా చిన్న వయసులోనే లంచాలు ప్రారంభించారు. ఇలాంటి సంఘటనలను నేను చాలా దగ్గరగా చూసాను. బాధేసింది. మీరు ఆ పని చేయవద్దు. ప్రజల బాధలను తొలగించండి.

ఈ నూతన సంవత్సరం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, మీ కలలు నెరవేరాలని మీ అన్నయ్య, హిస్టరీ రఫీ సార్.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



| TAMIL NADU PUBLIC SERVICE COMMISSION<br>Annual Planner - Programme of Examinations - 2024 | | | | |
|---|---|---|---|---|
| S.No | Name of the Post / Examination | Tentative No. of Vacancies | Tentative Month of Notification | Tentative Month of Examination |
| 1 | Combined Civil Services Examination - IV (Group IV Services) | Will be announced at the time of Notification | January 2024 | June 2024 |
| 2 | Assistant Director (Women only) in the Social Welfare and Women Empowerment Department | 2 | February 2024 | May 2024 |
| 3 | English Reporter in Tamil Nadu Legislative Assembly Secretariat | 6 | February 2024 | May 2024 |
| 4 | Forest Guard and Forest Watcher in Forest Department | 1264 | March 2024 | June 2024 |
| 5 | Combined Civil Services Examination - I (Group I Services) | 65 | March 2024 | July 2024 |
| 6 | Combined Engineering Subordinate Services Examination | 467 | April 2024 | July 2024 |
| 7 | Combined Legal Services Examination | 25 | April 2024 | July 2024 |
| 8 | Forester in Forest Department | 118 | May 2024 | August 2024 |
| 9 | Combined Geology Subordinate Services Examination | 5 | May 2024 | August 2024 |
| 10 | Combined Civil Services Examination - II (Interview and Non Interview Posts) (Group II and IIA Services) | 1294 | May 2024 | August 2024 |
| 11 | Combined Science Services Examination | 96 | June 2024 | September 2024 |
| 12 | Combined Statistical Subordinate Services Examination | 23 | June 2024 | September 2024 |
| 13 | Combined Physical Education Services Examination | 12 | July 2024 | October 2024 |
| 14 | Combined Research Assistant Subordinate Services Examination | 1 | July 2024 | October 2024 |
| 15 | Archaeological Officer and Assistant Archaeological Officer in Archaeology Department | 14 | July 2024 | October 2024 |
| 16 | Civil Judge in the Tamil Nadu State Judicial Service | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 17 | Combined Accounts Services Examination | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 18 | Combined Library Services Examination | Will be announced at the time of Notification | August 2024 | November 2024 |
| 19 | Combined Engineering Services Examination | 47 | September 2024 | January 2025 |

**Note :**

1. This planner is tentative so as to enable the candidates to prepare themselves for the examination.
2. There may be addition or deletion to examinations mentioned in the planner.
3. The vacancies indicated are liable for modification before or after the examination.
4. The scheme of examination and syllabus are available in the Commission's website www.tnpsc.gov.in, which are also subject to modification till the date of publication of Notification.
5. Please visit the Commission's website for updates regarding notification.
6. The date of publication of results for the written examination, oral test and counselling will be informed in the Notification for the examination.

**ఇదుగో ఈ పైపట్టిక చూడండి. 2024 సంవత్సరానికి 2023 డిసెంబరు లోనే తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ కేలండర్ ఇచ్చింది. ఇందులో ఒక పాయింట్ ఆసక్తికరం చూడండి. అదేమంటే "ఈ జాబ్ ప్లానర్ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వారిని ముందే సమాయత్తం చేస్తుంది. ఇలా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ మనం త్వరలోనే జాబ్ ప్లానర్ చూడగలం..!**

# GENERAL ENGLISH for All Competitive Exams

## Sequence of Sentences

**DIRECTIONS: In each of the following questions, the first and the last parts of the sentence is split into four parts named P,Q,R,S; These four parts are not given in their proper order. Read the parts, arrange them properly and find out which of the five combinatins given below is appropriate, and mark it as your answer.**

**1)** 1.The chances of electoral success
P. for liberal would certainly improve
Q. Under the banner of
R. a liberal party with its
S. If they could fight
6.own electoral symbol
1) SPRP 2) RPSQ 3) PSQR
4) QRSP 5) RQPS

**2)** 1. The author has pointed an
P. Of the community who
Q. accusing finger at the Muslim intelligentsia
R. Maintain a store silence over the
S. and the dominant members
6. bizarre happenings in Kashmir
1) QSPR 2) RPSQ 3) SQRP
4) PQRS 5) SRQP

**3)** 1. Experience as well as
P. tells us that any attempt
Q. at a forced equalisation of income
R. Modern economic theory
S. and wealth destroys the incentives
6. that encourage efficiency
1) RPQS 2) SPRQ 3) PSQR
4) QRPS 5) PQSR

**4)** 1. The latest move
P. Woman is being opposed
Q. to reserve one third of
R. tooth and nail by
S. the electoral seats for
6. Some political parties
1) SPQR 2) QSPR 3) SRPQ
4) PRQS 5) SPRQ

5) 1. One of the most pernicious
P. ancient scriptures is that
Q. of the system of caste herarchy
R. and reactionary feudal survivals
S. Sanctified by some
6. explitation and oppression
1) PQRS 2) SRQP 3) PRQS
4) QSPR 5) RSPQ

**6)** 1. Gandhiji was first class nurse to see the sick
P. In the Ashram at Sabarmati all sick persons came directly under his eye and care
Q. where he picked up nursing was a mystery
R. As in many other things, he learned it the way of experience
S. He certainly did not pass through a nursing school
6. Doctors were of course, consulsted but the care of the sick Gandhiji arranged in person.
1) PQRS 2) QSRP 3) SPQR
4) RSQP 5) SQRP

**7)** 1. The Home minister is having
P. factions representing the Babri Masjid Co-ordination committe
Q. to resolve the dispute
R. and the Hindu leaders in a bid
S. talds with leaders of different
6. relationg to the Ram Janmabhomi-Babri Masjid.
1) PRSQ 2) SPRQ 3) RPQS
4) PQRS 5) SQRP

**8)** 1. The Ganga is a holy river to the Hindus
P. Every Hindu wishes to die on the bank of the holy Ganga, so that he may reach heaven
Q. It comes from the Gangotri mountains in the Himalayas
R. It is one of the biggest rivers in India
6. At Hardwar, it leaves the mountains and enters the plains
1) PQRS 2) SPRQ 3) RPQS
4) QSRP 5) SRQP

**9)** 1. Newton had a little dog named "Diamond".
P. Oneday he was working on some problem and after a while he went out of his room
Q. A heap of written papers, containing the labours of tewnty years, lay on the table.
R. The little dog was asleep in the room near the fire
S. In the absence of Newton, little Diamond rose up, jumped on the table and knocked down the lighted candle
6. The papers immediately caught fire and were burnt to ashes
1) PRQS 2) PQRS 3) RQSP
4) PQSR 5) SRQP

**10)** 1. At last seven persons were killed
P. many of them seriously
Q. and an Unspecified number injured
R. bound for Madras jumped rai shortly after the
S. When the rear bogie of the Brindavan Express
6. train had left the cantonment station here this afternoon
1) SPQR 2) PQRS 3) QPSR
4) PRQS 5) SRQP

**11)** 1. They were afraid of rats
P. Any grain the people kept in store was eaten up.
Q. The people found rats even in their shoes and hats and pockets
R. There were hundreds and hundreds of rats in every house
S. Every morning they found their flour, bread and cheese eaten up.
6. When it was time for the children to be put to be bed, mothers found rats lying in comfort in beds and cradles
A) PQRS 2) PRQS 3) PQSR
4) SQPR 5) RPSQ

**12)** 1. Unluckily, Janaki had climbed a dead tree
P. Sitting at the very top of the tree, Janaki looked at the bear
Q. In a few minutes its jaws would close on him
R. It had no branches and there were no trees nearby
S. She looked at death approaching him slowly, but surely
6. But she decided to meet it like a man
1) PQRS 2) SQRP 3) RPSQ
4) PSQR 5) RQSP

**13)** 1. Elaborating his pessimism, the eminent journalist said
P. formed on the pattern of Anglo-Saxon model
Q. The police was following uniform laws
R. Which had been
S. for all sections of societes
6. and had proved useless in the Indian context
1) PRSQ 2) QSRP 3) QPRS
4) PSQR 5) PQRS

**ANSWERS**

1.3 2.1 3.1 4.2 5.5 6.2 7.2
8.2 9.1 10.3 11.5 12.2
13.2



**KVR Sir,** Director,
**KVR English Academy**
Dilsukh Nagar, **Hyderabad**




ప్రియ పాఠకులకు..నూతన సంవత్సర శుభాకాంక్షలు...

కోటి ఆశలతో, కొంగొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికాం..! ఒకరి కొకరం అభినందనలు తెలుపుకున్నాం..! నూతన సంవత్సరం అనేది మన ప్రగతికి కొలమానం వంటిది. నూతన సంవత్సరం సందర్భంగా మనం కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుంటాం.. నిరుద్యోగులు ఉద్యోగం సాధించాలని, విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని..ఇలాగ ప్రతి వ్యక్తి లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగ నోటిఫికేషన్ల పరంపర కొనసాగుతోంది.. ఏపీపీఎస్సీ రాత పరీక్షల తేదీలు సైతం ప్రకటించింది. తెలంగాణలో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మరి ఈ సంవత్సరం మీ లక్ష్యం ఏమిటి..? లక్ష్యసాధనకు ఎలా కృషి చేస్తున్నారు..? నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే దృఢ సంకల్పం, కృషి, పట్టుదల, నిరంతర సాధనతో పాటు సరైన గైడెన్స్ ఉండాలి. విద్యార్థులు, ఉద్యోగార్థులకు సరైన మార్గదర్శకత్వం కోసం 'సూర్య' దినపత్రిక అందిస్తోన్న ఉచిత అనుబంధం 'ప్రజ్ఞ' పోటీ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్ అందించటమే కాక నమూనా ప్రశ్నాపత్రాలతో ఎప్పటికప్పుడు తమ స్థాయిని తెలుసుకుని, ప్రిపరేషన్ మెరుగుపరుచుకొనేలా తోడ్పడుతోంది. మీ 'ప్రజ్ఞా' పాఠవాలకు పదునుపెట్టి మీ విజయ సాధనలో వెన్నుదన్నుగా ఉండేలా'ప్రజ్ఞ'ను తీర్చిదిద్దుతున్నాం. 'ప్రజ్ఞ'అండతో కార్యసాధకులై ఉన్నతోద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

నూకారపు సూర్యప్రకాశరావు చైర్మన్




# విద్య, ఉద్యోగ సమాచారం

**తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్**

తెలంగాణ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ ఎస్ఎస్‌సీ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, కాంపోజిట్ కోర్సు) పరీక్ష, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహిస్తారు. మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్) పరీక్ష ఉంటుంది. మార్చి 23న మ్యాథమేటిక్స్ (గణితం), మార్చి 26న సైన్స్ పేపర్ 1 (ఫిజిక్స్), మార్చి 28న సైన్స్ పేపర్ 2 (బయోలజీ) నిర్వహిస్తారు. మార్చి 30న సోషల్ పరీక్ష నిర్వహిస్తారు. ఏప్రిల్ 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, ఆరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయి.

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష షెడ్యూల్ ..**

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, విభాగాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే వివిధ పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష తేదీలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మే నెలలో ఎస్సై (ఢిల్లీ పోలీస్, సీఆర్‌పీఎఫ్) టైర్-1, జూన్‌లో జూనియర్ ఇంజినీర్ పేపర్-1 రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. **వాటి తేదీలు వివరాలు**

- సెలక్షన్ పోస్ట్ ఎగ్జామ్(ఫేజ్-XII) 2024 పేపర్-1(సీబీఈ) పరీక్ష మే 6, 7, 8 తేదీల్లో జరుగుతుంది.
- గ్రేడ్ సి స్టెనో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 9వ తేదీన జరుగుతుంది.
- జేఎస్ఏ/ ఎల్‌డీసీ గ్రేడ్ లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 10వ తేదీన జరుగుతుంది.
- ఎస్ఎస్ఏ/ యూల్‌డీసీ గ్రేడ్ లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 13వ తేదీన జరుగుతుంది.
- ఎస్సై- ఢిల్లీ పోలీస్, సీఆర్‌పీఎఫ్ ఎగ్జామ్ 2024 టైర్-1(సీబీఈ) మే 9,10,13 తేదీల్లో జరుగుతుంది.
- జూనియర్ ఇంజినీర్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) జూన్ 4,5,6 తేదీల్లో జరుగుతుంది.

**స్టాఫ్ నర్సు పోస్టుల మెరిట్ జాబితా విడుదల.**

స్టాఫ్‌నర్స్ పోస్టుల మెరిట్ జాబితాను విడుదల చేశారు. ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ ఆధారంగా 1:1.25 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తారు. డిసెంబర్ 18న విడుదల చేసిన రాత పరీక్ష ఫలితాలపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత ఈ జాబితాను ప్రకటించారు. మొత్తం 7,094 స్టాఫ్‌నర్స్ పోస్టులకు 40,936 మంది దరఖాస్తు చేశారు. అందులో 38,674 మంది రాత పరీక్ష రాశారు. వారిలో నుంచి 8,892 మందిని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ డిసెంబరు 30వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతి రోజూ 3 సెషన్లలో నిర్వహిస్తారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లతో పాటు వాటికి సంబం ధించి రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకు రావల్సి ఉంటుంది. అలాగే వెబ్‌సైట్



నుంచి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారమ్‌ను తమ వెంట తెచ్చుకోవాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లు తేకుంటే అభ్యర్థిత్వం రద్దు చేయబడుతుంది. ఆధార్ కార్డ్, పుట్టిన తేదీ రుజువు సర్టిఫికెట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తించేవారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కమ్యూనిటీ సర్టిఫికెట్ తీసుకురావాలి. నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్ సమర్పించని బీసీలను ఓసీలుగా పరిగణిస్తారు. ఈడబ్ల్యూఏఎస్ రిజర్వేషన్ క్లెయిమ్ చేసే అభ్యర్థులు తాజా ఆదాయ ధ్రువీకరణపత్రం తప్పనిసరిగా తీసుకురావాలి. స్పోర్ట్స్ కేటగిరీ కింద రిజర్వేషన్‌ను క్లెయిమ్ చేసే వారు స్పోర్ట్స్ సర్టిఫికెట్, దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్, అలాగే స్థానికతను తెలిపే సర్టిఫికెట్లు, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ సర్టిఫికెట్, తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తమ వెంట తెచ్చుకోవాలి.

**అసిస్టెంట్ సూపర్‌వైజర్ జాబ్స్**

ఏఐ ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్(AIESL).. జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏఐఈఎస్ఎల్ ఇంజినీరింగ్ యాక్టివిటీ సెంటర్లలో అసిస్టెంట్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 209 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ-మెయిల్ ద్వారా అప్లయ్ చేసుకోవాలి. 2024 జనవరి 15 దరఖాస్తులకు చివరితేది.

అసిస్టెంట్ సూపర్‌వైజర్: 209 పోస్టులు

ఏఐఈఎస్ఎల్ ఇంజినీరింగ్ యాక్టివిటీ సెంటర్లు: ఢిల్లీ-87,ముంబై-70, కోల్‌కతా-12, హైదరాబాద్-10, నాగ్‌పుర్-10, తిరువనంతపురం-20 ఖాళీలున్నాయి.

అర్హత: బీఎస్సీ/ బీకాం/ బీఏ, కంప్యూటర్ సర్టిఫికేట్ కోర్సుతో పాటు మరియు డేటా ఎంట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్లలో ఏడాది పని అనుభవం. లేదా బీసీఏ/ బీఎస్సీ (సీఎస్) / ఐటీ/ కంప్యూటర్ సైన్స్ ఉత్తీర్ణతతో పాటు డేటా ఎంట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఏడాది పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 1 జనవరి 2024 నాటికి 35 ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తులుపంపాల్సిన ఈమెయిల్: careers@aiesl.in

దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: జనవరి 15, 2024

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.aiesl.in/

**ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో 291 ఉద్యోగాలు..**

ముంబైలోని ఆదాయపు పన్ను శాఖ 291 స్పోర్ట్స్ కోటా పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి. 2024 జనవరి 19 దరఖాస్తులకు చివరితేది.

**ఇంటెలిజెన్స్ బ్యూరోలో 226 ఉద్యోగాలు..**

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో దేశ వ్యాప్తంగా ఐబీ పరిధిలోని సబ్సిడియరీ ఇంటెలిజెన్స్ బ్యూరో ల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 226 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేయనుంది. అర్హత గల అభ్యర్థులు జనవరి 12వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

**ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో 1,603 జాబ్స్**

భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్నికల్, నాన్-టెక్నికల్ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1603 అప్రెంటిస్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది.

వయోపరిమితి : 2023 నవంబర్ 30 నాటికి అభ్యర్థులు 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులతో పాటు దివ్యాంగులకు సడలింపు ఉంటుంది.

విద్యార్హతలు : బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో సాంకేతిక నైపుణ్యం, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ యాప్టిట్యూడ్ సహా రీజనింగ్ ప్రశ్నలు పరిష్కరించే సామర్థ్యం, బేసిక్ ఇంగ్లిష్ తెలిసి ఉండాలి. ఆన్లైన్ టెస్టులో కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 35 శాతం మార్కులు స్కోర్ చేస్తే సరిపోతుంది.

ఎంపిక ప్రక్రియ : డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఆన్లైన్ టెస్టులో మార్కుల ఆధారంగా

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభ తేదీ : డిసెంబర్ 16, 2023,దరఖాస్తులకు చివరి తేదీ : జనవరి 5, 2024

మరిన్ని వివరాల కోసం ఐఓసీఎల్ అధికారిక వెబ్సైట్ https://iocl.com చూడవచ్చు.

**డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్**

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని వారాలుగా వరుస నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ఆయప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ల పరంపర కొనసాగు తోంది. ఇప్పటికే గ్రూప్ 1, గ్రూప్ 2, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రకటనలు వెలవరించిన ప్రభుత్వం తాజాగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 11 సబ్జెక్టుల్లో 240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. సబ్జెక్టుల వారీగా పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వేతనం, పరీక్ష విధానం తదితర వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ లో జనవరి 24 నుంచి అందుబాటులో ఉంటుంది.

ఈ పోస్టుల నియామకాలకు సంబంధించి అభ్యర్థులు ఆబ్జెక్టివ్ విధానంలో రెండు పేపర్లకు పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఇందులో పేపర్ 1కు జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ విభాగాల్లో 150 మార్కులకు డిగ్రీ స్థాయిలో పరీక్ష ఉంటుంది. పేపర్ 2 పరీక్షకు సంబంధిత సబ్జెక్టు పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో 150ప్రశ్నలు 300 మార్కులకు ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. అంటే ప్రతి తప్పు సమాధానానికి మైనస్ మార్కులు ఉంటాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జనవరి 24వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.సబ్జెకుల్ట వారీగా పరీక్షల సిలబస్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 47, పాలిటెక్నిక్ కాలేజీల్లో 99లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఈ పోస్టులకు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది.

**జనవరి 1 నుంచి ఏపీపీఎస్సీ గ్రూప్-1 దరఖాస్తుల స్వీకరణ.**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ (12/2023) నోటిఫికేషన్ ఆన్‌లైన్ దరఖాస్తులను జనవరి 1 నుంచి స్వీకరించనున్నట్లు ఏపీపీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. డిసెంబరు 8న జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌లో




మొత్తం 81 పోస్టులను భర్తీ చేయ నున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 21 వరకు స్వీకరిస్తారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఉద్యోగాలు..**

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ ఎన్వి రాన్ మెంటల్ ఇంజినీర్‌ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుద లైంది. ఈ పోస్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దేవదాయ శాఖలో ఒప్పంద ప్రాతిపదికన ఖాళీల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ శాఖలో ఒప్పంద ప్రాతిపదికన 70 ఏఈఈ, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 35 ఏఈఈ (సివిల్), 5 ఏఈఈ (ఎలక్ట్రికల్), 30 టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్) పోస్టులున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హిందూ మతస్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. 2024, జనవరి 5 దరఖాస్తులకు చివరితేది.

దరఖాస్తు విధానం: వెబ్‌సైట్‌లో సూచించిన దరఖాస్తు నమూనా పూర్తి చేసి, సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను ది కన్వీనర్, రిక్రూట్‌మెట్ సర్వీస్, పవర్ అండ్ ఎనర్జీ డివిజన్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలి, హైదరాబాద్ చిరునామాకు పంపించాలి.

**ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు దరఖాస్తు తేదీల వివరాలు**

- **ఏపీపీఎస్సీ గ్రూప్-1 (81పోస్టులు)** జనవరి 1 నుంచి జనవరి 21 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. మార్చి17న ప్రిలిమ్స్‌పరీక్ష జరుగుతుంది.
- **ఏపీపీఎస్సీ గ్రూప్-2 (897 పోస్టులు)**డిసెంబర్ 21 నుంచి జనవరి 10 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఫిబ్రవరి 25న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.
- **పాలిటెక్నిక్‌లెక్చరర్ పోస్టులు (99)** జనవరి 29 నుంచి ఫిబ్రవరి 18 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **డీఈవో పోస్టులు (38)** జనవరి 1 నుంచి జనవరి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్ 13న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.
- **ఏఈఈ-ఇంజినీర్ పోస్టులు (21)** జనవరి 30 నుంచి ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **జూనియర్ లెక్చరర్ పోస్టులు (47)** జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.
- **డిగ్రీ లెక్చరర్ లెక్చరర్ పోస్టులు (240)** జనవరి 24 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.

ఇతర వివరాలు psc.ap.gov.in/వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సూర్య




# కరెంట్ అఫైర్స్

# స్పోర్ట్స్ రౌండప్-2023

**ఆసియా క్రీడల్లో మనవాళ్లు పతకాల సెంచరీ కొట్టారు. అథ్లెటిక్స్ సహా అన్నీ క్రీడల్లో సత్తాచాటి మొత్తం 107 పతకాలు,పారా గేమ్స్‌లో 111 పతకాలు కైవసం చేసుకున్నారు. నీరజ్ చోప్రా పసిడిపతకాలతో, ప్రజ్ఞా నంద చెస్‌లో ప్రకంపనలు సృష్టించారు. ప్రతిష్ఠాత్మక ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో లీగ్ దశలో ప్రత్యర్థులందరినీ చిత్తుచేసి, సెమీఫైనల్లోనూ అద్వితీయ విజయం సాధించినా, ఆస్ట్రేలియాతో జరిగిన తుదిపోరులో పరాజయం పాలై టీమ్ఇండియా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోనూ భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలోనే ఓడింది. బాడ్మెంటెన్ పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్ కైవసం చేసుకుంది.**

- ప్రతిష్ఠాత్మక బాక్సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు నాలుగు స్వర్ణాలతోకొత్త చరిత్ర లిఖించారు. నీతూ గంగాస్, స్వీటీ బూర, నిఖత్ జరీన్, లవ్లీనా బొర్గోహై పసిడి పతకాలను సాధించారు. 50కిలోల తుది పోరులో తెలంగాణ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ 5-0తో న్యుయెన్ తీతమ్ (వియత్నాం)పై అద్భుత విజయం సాధించి వరుసగా రెండో ఏడాది ప్రపంచ చాంపియన్‌గా అవతరించింది.లవ్లీనా బొర్గోహై 5-2 తేడాతో కైట్లిన్ పార్కర్(ఆస్ట్రేలియా)పై విజయం సాధించింది. బరిలోకి దిగిన తొలిసారే నీతు స్వర్ణ పతకం సాధించింది, తొమ్మిదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత స్వీటీ తన పసిడి కలను సాకారం చేసుకుంది.
- పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల క్రికెట్ సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది.
- 2022 సంవత్సరానికి గానూ పురుషుల టీ20 జట్టును ఐసీసీ ప్రకటించింది. భారత జట్టు నుంచి అత్యధికంగా ముగ్గురు క్రికెటర్లు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా ఐసీసీ టీ20 జట్టుకు ఎంపికయ్యారు. ఈ టీమ్‌కు జోస్ బట్లర్‌ను కెప్టెన్, వికెట్ కీపర్‌గా ఐసీసీ ఎంపిక చేసింది.
- భారతజట్టు నుంచి నలుగురు క్రికెటర్లు స్మృతి మంధాన, రీచా ఘోష్, దీప్తి శర్మ, రేణుకా సింగ్ ఠాకూర్‌లు ఐసీసీ టీ20 జట్టుకు ఎంపికయ్యారు.ఈ టీమ్‌కు న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీడెవినేను కెప్టెన్‌గా, రీచా ఘోష్‌ను వికెట్ కీపర్‌గా ఐసీసీ ఎంపిక చేసింది.
- స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ పురుషుల 'టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు. భారత మహిళ పేస్ బౌలర్ రేణుకా సింగ్ ఐసీసీ 'ఎమర్జింగ్ ఉమెన్ క్రికెట్ ఆఫ్ ద ఇయర్' అవార్డు సొంతం చేసుకుంది. మహిళల టీ 20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ఆస్ట్రేలియాకు చెందిన తహీల మెక్‌గ్రాత్‌ను వరించింది. సూర్య కుమార్ యాదవ్ గత సంవత్సరం టీ20లలో 187.43 స్ట్రయిక్ రేట్‌తో 1164 రన్స్ సాధించి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.టీ20 క్రికెట్ చరిత్రలో ఒక సంవత్సరం అత్యధిక సిక్సర్లు (68)కొట్టిన బ్యాటర్‌గా మరో రికార్డ్లు నెలకొల్పాడు.
- ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ షిప్‌ను అరీనా సబలెంకా గెలుచుకున్నారు. బెలా రస్‌కు చెందిన సబలెంకా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా తటస్థ క్రీడాకారిణిగా ఈపోటీలో పాల్గొన్నారు.
- ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ పురుషుల సింగిల్స్‌ను 'జకోవిచ్' గెలుచుకున్నాడు.
- పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో క్లబ్స్ తరపున 500 గోల్స్ చేశాడు.
- ఆస్ట్రేలియా టీ20 అత్యుత్తమ ఆటగాడు, జట్టు కెప్టెన్ అరోన్ ఫించ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.
- యర్రాజి జ్యోతి ఆసియా ఇండోర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో రజతపతకం సాధించింది.
- ఆస్ట్రేలియాపై రెండో టెస్టులో టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా రెండో ఇన్నింగ్స్ లో ఏడు వికెట్లతో ఈఫార్మాట్‌లో రెండోసారి పది వికెట్ల ఫీట్ సాధించాడు. ఈ టెస్టులో జడేజా ఒకే ఇన్నింగ్స్‌లో ఐదుగురు బ్యాటర్లను బౌల్డ్ చేసి భారత లెజెండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే తర్వాత ఈ ఫీట్ సాధించిన రెండో స్పిన్నర్‌గా నిలిచాడు.








- టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 25 వేల పరుగులు పూర్తి చేశాడు.
- ఆసియా మిక్స్‌డ్ బాడ్మింటన్ టోర్నీ సెమీస్ లో భారతదేశం చైనా చేతిలో 2-3 తో ఓడిపోయింది. దీంతో భారత్‌కు కాంస్యం లభించింది.
- లెజెండరీ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ 2022 ఫిఫా బెస్ట్ మెన్స్ ప్లేయర్ అవార్డు అందుకున్నాడు. అతను ఈ అవార్డు గెలవడం ఇది రెండోసారి.
- వెల్లింగ్‌టన్ టెస్టులో న్యూజిలాండ్ జట్టు ఒక్క పరుగు తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది.
- దుబాయ్ వేదికగా జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఉయ్యాల మోహన హర్ష రజత పతకంసాధించాడు.
- టీ20 క్రికెట్‌లో స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇస్లే ఆఫ్ మ్యాన్ జట్టు పది పరుగులకే ఆలౌట్ అయింది
- వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది.
- టాప్ సీడ్ బ్రెండా ఫ్రువిర్తోవా ఐటీఎఫ్ ఓపెన్ మహిళల టెన్నిస్ టైటిల్ గెలుచుకుంది
- బంగ్లా పర్యటనలో భాగంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 0-3తో ఘోర పరాజయం పాలయింది.
- శ్రీలంకతో జరిగిన మూడో వన్డే క్రికెట్ మ్యాచ్‌లో భారత జట్టు 317పరుగుల తేడాతో గెలిచింది. వన్డే క్రికెట్ చరిత్రలో పరు గుల తేడా పరంగా ఇదే అత్యంత భారీ విజయం. ఈ విజ యంతో ఇండియా శ్రీలంకను మూడు వన్డేల సిరీస్‌లో 3-0 తేడాతో గెలిచింది. ప్లేయర్‌ఆఫ్ దిసిరీస్‌గా విరాట్ కోహ్లీ నిలిచారు.
- హైదరాబాద్‌లో జరిగిన వన్డే క్రికెట్ పోటీలో భారత ఓపెనర్ శుభమన్ గిల్ డబుల్ సెంచరీ సాధి ంచి అత్యంత చిన్న వయసులో డబుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. వన్డేల్లో ద్విశ తకం సాధించిన ఐదో భారత బ్యాట్స్‌మన్ గిల్. రోహిత్‌శర్మ ఈ ఫార్మాట్‌లో మూడుడబుల్ సెంచరీలు చేశాడు. ఇదే మ్యాచ్‌లో వన్డేల్లో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులు తీసిన భారత బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు.
- భారతస్టార్ స్ప్రింటర్ ద్యుతిచంద్ డోపింగ్ పరీక్షలో విఫలమవ్వడంతో ఆమెపై తాత్కాలిక నిషేధం విధించారు.
- టీమిండియా ఓపెనర్ శుభమన్ గిల్ న్యూజిలాండ్‌తో ఇండోర్‌లో సెంచరీ సాధించి.. వన్డే క్రికెట్‌లో అత్య ంత వేగంగా నాలుగు శతకాలు చేసిన ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించారు.
- న్యూజిలాండ్‌తో జరిగిన చివరివన్డేలో విజయం సాధించిన భారత్‌నంబర్‌వన్ జట్టుగా అవతరించింది.
- ప్రపంచకప్ హాకీ టోర్నీలో భారతదేశం దక్షిణాఫ్రికాపై గెలిచి 9వ స్థానంలో నిలిచింది. జర్మనీ ప్రపంచ విజేతగా నిలిచింది
- ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో శతకం చేసిన ఐదో ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు సురేశ్ రైనా, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ ఈ రికార్డు సాధించారు. వీళ్లు టెస్టులు, వన్డేలు, టీ20ల్లో శతకాలు చేశారు.
- మూడో టీ20లో భారత్ ఘన విజయం సాధించి న్యూజిలాండ్‌పై 2-1తో సిరీస్ గెలిచింది.
- భారత జట్టు అండర్-19, టి-20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది.ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ఈ ఘనత సాధించింది.
- ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత షాట్‌పుటర్ తజిందర్‌పాల్‌సింగ్ తూర్ స్వర్ణం సాధించాడు
- జాగ్రెబ్ ఓపెన్ ర్యాంకింగ్స్ రెజ్లింగ్ టోర్నీలో గ్రీకో రోమన్ 67 కేజీల కేటగిరీలో భారత యువ రెజ్లర్ అషు కాంస్య పతకం సాధించాడు.
- బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్టుల్లో భారత్ 6 వికెట్ల తేడాతో ఆసీస్‌పై గెలుపొందింది.
- ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ - 2023 టైటిల్‌ను రెండోసారి సౌరాష్ట్ర సొంతం చేసుకుంది.
- భారత టెన్నీస్ స్టార్ సానియా మీర్జా రిటైర్మెంట్ ప్రకటించింది.
- ఐసీసీమహిళలటీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన ఫైనల్‌లో విజయం సాధించి ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని సొంతం చేసుకుంది.
- భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు.
- జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ జోడీ మహిళల డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది.
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కు 17 వేల పరుగుల క్లబ్‌లో చోటు లభించింది.
- భారత పురుషుల హాకీ జట్టు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగోర్యాంక్‌కు చేరుకుంది.
- బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఇండియా దక్కించుకున్నది. ఆస్ట్రేలియాపై 2-1తేడాతో ఇండియా విజయం సాధించింది.
- ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ఇండియాపై 2-1తో వన్డే సిరీస్ కైవసం చేసుకుంది. జంపాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్',మార్ష్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి. సూర్యకుమార్ హ్యాట్రిక్ డకౌట్‌తో చెత్త రికార్డును నెలకొల్పాడు.
- కాంగ్రెస్ నేత, మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్దూ పాటియాలా జైలు నుంచి విడుదలయ్యారు.
- ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 టోర్నీలో భారత యువ ఆర్చర్ వెన్నెం జ్యోతి సురేఖ పపిడి పతకాలు సాధించింది. వేర్వేరు విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రెండు స్వర్ణ పతకాలు సొంతం చేసుకుంది. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్లో జ్యోతి 149-146 తేడాతో సారా లోపెజ్ (కొలంబియా)పై విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో పపిడి పతకం సాధించింది.
- వన్డే అరంగేట్ర మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాటర్ అలిక్ అథనేజ్ గతంలో భారత బ్యాటర్ కృనాల్ పాండ్యా పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. వన్డే అరంగేట్ర మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే ఆ ఇద్దరూ హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.
- సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ టెన్నిస్ చరిత్రలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిళ్లుగెలిచిన తొలి ఆటగాడిగా రికార్డు సాధించాడు. వరల్డ్ నంబర్ 3 జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించాడు. దాంతో, 23వ గ్రాండ్‌స్లామ్ ట్రోఫీని సాధించి గతంలో రఫెల్ నాదల్ 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల రికార్డు బ్రేక్ చేశాడు.
- ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్ ఫ్రెంచ్ ఓపెన్ మహిళల గ్రాండ్‌స్లామ్ టైటిల్ కైవసం చేసుకుంది.
- ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా 209 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది.ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో గెలిచిన ఆస్ట్రేలియాకు టెస్టు గదతో పాటు రూ. 13 కోట్లు (1.6 మిలియన్ డాలర్లు), రన్నరప్‌గా నిలిచిన భారత జట్టుకు రూ. 6.5కోట్లు(8 లక్షల డాలర్లు) బహుమతిగా లభించాయి.
- కెన్యాకు చెందిన ఫెయిత్ కిప్యేగన్ 5వేల మీటర్ల పరుగులో ప్రపంచ రికార్డు నెలకొల్పింది.
- ఆసియాకప్ స్టేజ్ 3 ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్ అయిదో స్థానంలో నిలిచింది. ఈ పోటీలలో భారత జట్టు ఆరు రజతాలు, ఒక కాంస్యం సాధించింది.
- జింబాబ్వేలో జరిగిన ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో స్కాట్లాండ్ చేతిలోఓడి వెస్టిండీస్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. తొలిసారిగా వెస్టిండీస్‌లేకుండా ఈటోర్నీ జరగనుంది.
- రెడ్‌బుల్ రేసర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి టైటిల్ గెలుచుకున్నాడు.
- ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడోసారి 2వేల పరుగులు స్కోర్ చేశాడు.

## టెన్నిస్ -2023

| | పురుషులు | | మహిళలు | |
|---|---|---|---|---|
| | విన్నర్ | రన్నర్ | విన్నర్ | రన్నర్ |
| ఆస్ట్రేలియన్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ (సెర్బియా) | స్టిఫానోస్ సిస్టిఫాస్ | సబలెంక | ఎలెన రైబాకిన |
| ఫ్రెంచ్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ | కాస్పర్ రుడ్ | ఇగా స్వియాటెక్ | ఓన్స్ జబర్ |
| వింబుల్డన్ | కార్లోస్ అల్కరాజ్ | నోవాక్ జకోవిక్ | మార్కెటా ఒండ్రుసోవ | ఓన్స్ జబర్ |
| యుఎస్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ (సెర్బియా) | మెద్వదేవ్ | కోకో గాఫ్ | సబలెంక |

# స్పోర్ట్స్ రౌండప్-2023




- డ్రీమ్11 కంపెనీ ఇండియన్ క్రికెట్ జట్టుకు నూతన స్పాన్సర్‌గా వ్యవహరించనున్నది
- డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఆసియా కబడ్డీ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఫైనల్ పోరులో భారత్ 42-32 తేడాతో ఇరాన్‌పై అద్భుత విజయం సాధించింది. ఉపఖండ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఇది ఎనిమిదో టైటిల్ కావడం విశేషం.
- ఒలింపిక్ చాంపియన్ నీరజ్ చోప్రా వరుసగా రెండో సంవత్సరం డైమండ్ లీగ్‌టైటిల్ చేజిక్కించుకున్నాడు.
- ప్రముఖ జర్మన్ బాడీబిల్డర్, ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ జో లిండ్నర్ అకా జోస్థెటిక్స్(30) హఠాన్మరణం చెందారు. ఇన్‌స్టాగ్రామ్‌లోనే అతనికి 85 లక్షల ఫాలోవర్లు ఉన్నారు. లిండ్నర్ 'రిప్లింగ్ మజిల్ డిసీజ్' అనే కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు.
- పాత తరానికి చెందిన క్రికెటర్ సలీం దురానీ మరణించారు.
- ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల ఫుట్బాల్ జట్టు 101వ ర్యాంకు సాధించింది.
- ఇంగ్లండ్ విధ్వంసక ఆటగాడు హ్యారీ బ్రూక్ టెస్టు ఫార్మాట్‌లో తక్కువ బంతుల్లో వేగంగా వెయ్యి పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు.
- స్పెయిన్ ఫుట్‌బాల్ దిగ్గజం లూయిస్ సూరెజ్ మిరమొంటెస్ కన్నుమూశాడు.
- థాయ్‌లాండ్ వేదికగా జరుగుతున్న ఐటీఎఫ్ మహిళల టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన శ్రీవల్లి రష్మిక, వైదేహి చౌదరి జోడీ రన్నరప్‌గా నిలిచింది.
- భారత యువఅథ్లెట్ జ్యోతి ఎర్రాజి ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 13.09 సెకన్లలో లక్ష్యాన్ని చేరి తొలి స్థానం దక్కించుకుంది.
- వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 42వ ర్యాంకర్ వొండ్రొసోవా 6-4, 6-4తో ఆరో సీడ్ జాబర్ (ట్యునీషియా)పై గెలుపొందింది.
- వింబుల్డన్ సింగిల్స్ టైటిల్ కార్లోస్ అల్కాజ్ కైవసం చేసుకున్నాడు. 1-6, 7-6, 6-1,3-6, 6-4 తేడాతో జకోవిచ్‌పై కార్లోస్ అల్కరాజ్ విజయం సాధించాడు.
- భారత్, బంగ్లాదేశ్ మహిళల జట్ల మధ్య జరిగిన మూడో వన్డే 'టై'గా ముగిసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లూ ఒక్కో మ్యాచ్ నెగ్గడంతో సిరీస్ సమమైంది.
- ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్రియాన్ టబెర్ కన్నుమూశాడు.
- బెర్లిన్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత దేశానికి చెందిన 17 ఏళ్ల యువ ఆర్చర్ అదితిస్వామి వ్యక్తిగత స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించింది. ఇదే విభాగంలో పోటీపడ్డ జ్యోతి సురేఖ కాంస్య పతకం దక్కించుకుంది. పురుషుల విభాగంలో ఓజాస్ దియోతలె స్వర్ణం నెగ్గాడు. ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్‌నీత్ కౌర్‌తో కూడిన భారత కాంపౌండ్ టీమ్ పసిడి పతకం సాధించింది. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ మొత్తం 4 మెడల్స్ (3 స్వర్ణాలు, ఒక కాంస్యం) గెలుచుకుంది.
- చైనా వేదికగా జరుగుతున్న ప్రపంచ యూనివర్సిటీ గేమ్స్‌లో మహిళల 20కిలోమీటర్ల రేస్ వాక్ విభాగంలో భారత్‌కు కాంస్య పతకం దక్కింది.
- కజకిస్థాన్ వేదికగా జరిగిన ఐటీఎఫ్ ప్రపంచ టెన్నిస్ టూర్ టోర్నీలో భారత ద్వయం సాయికార్తీక్‌రెడ్డి, సిద్దార్థ్ బంటియా జోడీ టైటిల్ సాధించింది
- చైనా వేదికగా ముగిసిన ప్రపంచ యూనివర్సిటీ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు 26 పతకాలతో మెరిశారు. అందులో 11 స్వర్ణాలు, 5 రజతాలు, 10 కాంస్యాలు ఉన్నాయి. యూనివర్సిటీ క్రీడల్లో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. గతంలో భారత్ అత్యధికంగా 21 పతకాలు సాధించింది.
- ఫిఫా మహిళల ప్రపంచకప్‌ను స్పెయిన్ గెలుచుకుంది. ఫైనల్ చేరిన తొలి సారే స్పెయిన్ మహిళల జట్టు 1-0తో ఇంగ్లండ్‌ను ఓడించి ఫుట్‌బాల్ విశ్వవిజేతగా అవతరించింది.
- భారత ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఆర్చరీ ప్రపంచ కప్‌లో మరో స్వర్ణం చేజిక్కించుకుంది. పారిస్ వేదికగా జరుగుతున్న వరల్డ్‌కప్ స్టేజ్-4లో జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్నీత్ కౌర్‌తో కూడిన భారత మహిళల జట్టు పసిడి పతకం కైవసం చేసుకుంది.
- బుడాపెస్ట్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ -2023లో జావెలిన్ త్రో విభాగంలో ఏకంగా ముగ్గురు అథ్లెట్లు ఫైనల్‌లో అడుపెట్టారు. వీరిలో టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రాతోపాటు డీపీ మను, కిషోర్ జెనా ఉన్నారు.
- అజర్‌బైజాన్‌లో ఉత్కంఠగా జరిగిన ఛెస్ ఫైనల్లో ప్రజ్ఞా నంద పోరాడి ఓడి పోయాడు. టై బ్రేకర్‌లో కార్ల్‌సన్ విజయం సాధించి కెరీర్‌లో మొదటి ఫిడే వరల్డ్‌కప్ ట్రోఫీని సొంతం చేసుకున్నాడు.
- ప్రజ్ఞానందతోపాటు మరో ఇద్దరు భారతీ యులు వరల్డ్ చెస్‌టాప్ 20లో చోటు దక్కించుకున్నారు. యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌డి 8వ స్థానంలో, విశ్వనాథన్ ఆనంద్ తొమ్మిదవ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో వరల్డ్ చాంపియన్, వరల్డ్ నంబర్1 మాగ్నస్ కార్ల్‌సన్ అగ్రస్థానంలో కొన సాగుతున్నాడు.
- భారత ప్రైవేట్ బ్యాంక్ ఐడీ ఎఫ్‌సీ ఫస్ట్ క్రికెట్‌లో అడుగు పెట్టనుంది. మూడేళ్ల కాలానికి బీసీసీఐకి రూ.235కోట్ల చెల్లింపు తో ఈ బ్యాంక్ బీసీసీఐ మీడియా హక్కులు దక్కించుకుంది.
- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ టోర్నీలో భారత పతక జోరు కొనసాగిస్తూ 14 పతకాలు గెలుచుకుంది. మహిళల 50మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో భారత త్రయం సాక్షి సూర్యవంశీ, కిరణ్‌దీప్‌కౌర్, తియాన పసిడి పతకం సాధించారు.
- వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో బ్రెజిల్ స్టార్ ఆటగాడు నెయ్‌మర్ జూనియర్ బొలివియా మీద రెండు గోల్స్ కొట్టి మొత్తం 79 గోల్స్‌తో బ్రెజిల్ తరఫున 77 గోల్స్ కొట్టిన పీలే రికార్డును బద్దలు కొట్టాడు.
- అమెరికా యువ సంచలనం కోకో గ్రాఫ్ రెండో సీడ్ అరీనా సబలెంకాను ఓడించి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.
- ప్రఖ్యాత టైమ్ మ్యాగ్‌జైన్ రూపొందించిన టాప్ 100 ఎమర్జింగ్ లీడర్స్ జాబితాలో భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తోపాటు మరో ఇద్దరు భారతీయులు చోటు దక్కించుకున్నారు.
- మెక్సికో వేదికగా జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్‌లో కాంపౌండ్ విభాగంలో ప్రథమేశ్ రజత పతకం కైవసం చేసుకున్నాడు.
- భారత యువ షట్లర్ కిరణ్ జార్జ్ ఇండోనేషియా మాస్టర్స్ టైటిల్ గెలుచుకున్నాడు
- శ్రీలంకను ఓడించి భారత క్రికెట్ జట్టు ఆసియా కప్ కైవసం చేసుకున్నది.
- హంగేరీ ర్యాంకింగ్ సిరీస్ మహిళల 59 కేజీల విభాగంలో సంగీత ఫొగట్ కాంస్య పతకం సాధించింది.
- భారత స్టార్ లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ 2023లో పురుషుల విభాగంలో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు.
- విరాట్ కోహ్లీ ఐదొందల అంతర్జాతీయ మ్యాచ్‌లో శతకం సాధించి పలు రికార్డులు నెలకొ ల్పాడు. ఐదొందల మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (587 ఇన్నింగ్స్) కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే విరాట్ 76వ సెంచరీ(559 ఇన్నింగ్స్‌ల్లో) చేశాడు. విరాట్ కంటే ముందు సచిన్ (664), ఎంఎస్ ధోనీ (538), రాహు ల్ ద్రవిడ్ (509)లు టీమిండియా తరఫున 500ల మ్యాచ్‌లు ఆడారు.
- భారత హాకీ జట్టు నాలుగోసారి ఆసియా ఛాంపియన్‌గా అవతరిం చింది. ఆగస్టు 12 చెన్నై వేదికగా జరిగిన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో టీమిండియా 4-3తో మలేషియా పై విజయం సాధించింది. ఇంతకు ముందు 2018లో టీమిండియా ఈ టైటిల్‌ను గెలుచుకుంది.
- భారత కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ఘనత సాధించాడు. ఆసియా కప్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 50 పరుగులు సాధించటం ద్వారా వన్డేల్లో 50వ అర్ధ శతకం నమోదు చేశాడు. దాంతో, రోహిత్ శర్మ ఆస్ట్రేలియా దిగ్గజం మార్క్ వా గతంలో వన్డేల్లో 50వఅర్ధ శతకాలు చేసిన రికార్డును సమం చేశాడు.
- కుల్దీప్‌యాదవ్ వన్డేల్లో వేగ ంగా 150 వికెట్లు తీసుకున్న తొలి ఇండియన్ స్పిన్నర్‌గా నిలిచాడు.
- ఆసియా కప్‌లో సిరాజ్ ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్ సాధించిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. టీమిండియా ఈ మాచ్‌లోశ్రీలంకపై 10 వికెట్ల తేడాతో గెలుపొందింది ఎనిమిదోసారి ఆసియా కప్ కైవసం చేసుకుంది.
- చైనాలోని హాంగ్‌జౌ ఏషియా గేమ్స్ నీరజ్ చోప్రా సారథ్యంలోని భారత అథ్లెట్ల బృందం పాల్గొంటోంది. ప్రారంభ వేడుకల్లో లవ్లీనా బొర్గొహెయిన్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ భారత త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత్‌కు ప్రాతినిద్యం వహించారు.
- చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో ఇండియాకు తొలి పతకం లభించింది. రమిత, మొహులీ ఘోష్, ఆషి చౌక్సీతో కూడిన మహిళల జట్టు 10మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రజత పతకం సాధించింది.
- 2026లో ఐచీ-నగోయా(జపాన్) ఆసియా క్రీడలకు ఆతిథ్య మివ్వనుంది.
- 2028 నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేరుస్తూ ఐవోసీ ఆమోదం తెలిపింది.
- చైనాలోని హాంగ్జౌలో జరుగుతున్న నాలుగో పారా ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు 111 పతకాలు (29 బంగారు, 31 వెండి, 51 కాంస్య పతకాలు) నెగ్గడంతో భారత్ ఐదో స్థానంలో నిలిచింది.
- భారత యువ చెస్ ప్లేయర్ ఆర్ వైశాలికి స్పెయిన్‌లోబ్రెగెట్ ఓపెన్‌లో టైటిల్ గెలువడం ద్వారా గ్రాండ్‌మాస్టర్(జీఎం)హోదా దక్కింది.
- ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో క్రికెట్ పున:ప్రవేశానికి ఆమోదం లభించింది
- భారత వెటరన్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న షాంఘై మాస్టర్స్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచాడు.
- భారత్ ఓపెనర్ శుభ్ మన్ గిల్ వరుసగా రెండో నెలలో ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు.
- జాతీయ క్రీడలకు సంబంధించిన క్రీడా జ్యోతి ర్యాలీని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ గోవా రాజధాని పనాజీలో ప్రారంభించారు.
- ప్రస్తుతం ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ అఫ్ఘానిస్థాన్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దాంతో ప్రపంచ క్రికెట్ చరిత్రలో టెస్టు క్రికెట్ ఆడే మొత్తం 11 జట్ల చేతిలో ఆ టీమ్ వన్ డే ప్రపంచకప్ మ్యాచ్‌లలో ఓడినట్లయ్యింది.
- వన్డే ప్రపంచకప్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ఈ ఫలితంతో టీమ్ ఇండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. వన్డే ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు భారత్, పాకిస్థాన్ మధ్య ఎనిమిది మ్యాచ్‌లు జరగగా.. ఎనిమిదింట్లోనూ టీమ్‌ఇండియానే విజయం సాధించింది.
- వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ప్లేయర్‌గా గిల్ చరిత్రకెక్కాడు. 38 ఇన్నిం గ్స్‌ల్లో ఈమైలురాయిని దాటిన గిల్ దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా (40ఇన్నింగ్స్‌లు)ను వెనక్కి నెట్టాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ ఇదే మ్యాచ్‌లో వన్డే ప్రపంచకప్‌లో రెండు సార్లు 5 వికెట్ల ఘనత సాధించిన మొదటి భారత బౌలర్‌గా రికార్డుల కెక్కాడు.
- వరుసగా పది మ్యాచ్‌లు నెగ్గి ఫైనల్ చేరిన రోహిత్ సేన..ఆఖరి సమరంలో చేతులెత్తేసింది. ఫైనల్లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచి ఆరోసారి ప్రపంచకప్ కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగు లకు ఆలౌటైంది. ఈ ప్రపంచ కప్‌లో భారత్‌ఆలౌట్ కావడం ఇదే తొలిసారి. అనంతరం లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 43 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది.
- హెడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.
- ఒక వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా రోహిత్ (597) అగ్రస్థానంలో నిలిచాడు. గత వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (578) చేసిన స్కోరును రోహిత్ అధిగమించాడు. ఈ టోర్నీలో అత్యధిక (31) సిక్సర్లు కొట్టిన ఘనత రోహిత్‌దే.
- ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన మూడో భారత ప్లేయర్‌గా కోహ్లీ నిలిచాడు. అంతకు ముందు 2003లో సచిన్ టెండూల్కర్, 2011 యువరాజ్ సింగ్ ఈ పురస్కారం దక్కించుకున్నారు.
- ప్రైజ్ మనీ- ఆసీస్‌కు రూ.33కోట్లు, భారత్‌కు రూ.16కోట్లు లభించాయి.
- 2023లో ద్వైపాక్షిక సిరీసుల్లో రాణించిన భారత్.. ఐసీసీ ఈవెంట్‌ల విష యంలో మాత్రం చివరి మెట్టుపై బోల్తా పడింది. అయితే ఆసియా కప్ 2023 టైటిల్‌ను మాత్రం గెలుచుకుంది.



- డా॥ వి. సతీష్

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1. ఇజ్రాయిల్ హమాస్ కాల్పుల విరమణ పై ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది
2. డిసెంబర్ 8న ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి 12 దేశాలు అనుకూలంగా మద్దతు తెలిపాయి
3. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రత మండలి లో అమెరికా రాయబారిగా రాబర్ట్ వుడ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**2. ఛత్తీస్గఢ్ నూతన ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్సాయ్ ఎంపిక కావడంజరిగింది. అయితే ఈరాష్ట్రంలో ఆది వాసులు జనాభా మొత్తం ఎంత శాతం కలరు?**
1. 32% 2. 23% 3. 16% 4. 28%

**3. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1. భారతదేశానికి చెందిన రాధానాథ్ సిగ్దర్ అనే గణిత పరిశోధకుడు 1853లో ఎవరెస్టు శిఖరం ఎత్తును కనుగొన్నారు.
2. భారత్లో హిమాలయ శ్రేణులు 2,450 KM మేరకు విస్తరించి ఉన్నాయి.
3. గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడులో, విస్తరించిన పశ్చిమ కనుములను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా 2013లో గుర్తించడం జరిగింది
4. పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు వరకు తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 4 మాత్రమే

**4. 2022 నాటికి దక్షిణాసియాలో ఎన్నికోట్లుమంది పోష కాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ FAO తన నివేదికలో పేర్కొంది?**
1. 4.5 కోట్లు 2. 2.5 కోట్లు
3. 5.5 కోట్లు 4. 5.2 కోట్లు

**5. ఆడుదాం ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం ఎన్నికోట్లు కేటా యించడం జరిగింది?**
1. 114.50 కోట్లు 2. 114.25 కోట్లు
3. 114. 45 కోట్లు 4. 114.65 కోట్లు

**6. ప్రపంచవ్యాప్తంగా గుండెకు సంబంధించిన వ్యాధు లతో సంభవించే మరణాలలో 1990 సంవత్సరం నాటికి 1.24 కోట్లు ఉండగా 2022 సంవత్సరం నాటికి ఎన్ని కోట్లకు చేరింది?**
1. 1.78 కోట్లు 2. 1.98 కోట్లు
3. 2.24 కోట్లు 4. 2.78 కోట్లు

**7. కృత్రిమ మేధపై అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సును ఇటీవల ఎక్కడ నిర్వహించారు?**
1. న్యూఢిల్లీ- డిసెంబర్ 12
2. ముంబై- డిసెంబర్14
3. బెంగళూరు- డిసెంబర్ 16
4. హైదరాబాద్- డిసెంబర్18

**8. అక్రమ వలసదారులకు సంబంధించినటువంటి సమాచార సేకరణలో భాగంగా ఎంతమందికి భారత్ పౌరసత్వాన్ని ఇచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వివరించడం జరిగింది?**
1. 17,861 2. 16,781 3. 18,671 4. 19,761

**9. YSR సుజలధార ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ తేదీన ప్రారంభించారు?**
1. డిసెంబర్12 2023 2. డిసెంబర్14 2023
3. డిసెంబర్13 2023 4. డిసెంబర్15 2023

**10. 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధిరేటును ADB ఎంత శాతంగా అంచనా వేయడం జరిగింది?**
1. 7.6% 2. 6.7% 3. 6.3% 4. 6.9%

**11. క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1. జాతీయ ఇంధనపొదుపు దినోత్సవాన్ని డిసెంబర్ 15 నిర్వహిస్తారు
2. దేశీయంగా సౌర మరియు పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030 కల్లా 550 గిగా వాట్లకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.
3. దేశీయంగా నాలుగో వంతు వాయు కాలుష్యానికి రవాణా రంగం కారణం
4. ఇంధన వనరుల వినియోగంలో భారత్ మూడవ స్థానంలో కలదు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 4 మాత్రమే

**12. అధునాతన యుద్ధ విమాన తయారీలో భాగంగాF-X యుద్ధ విమానాలను ఏ దేశాలు సంయుక్తంగా అభివృద్ధి చేయనున్నాయి?**
1. ఇటలీ, జర్మనీ, బ్రిటన్ 2. జపాన్, ఇటలీ, బ్రిటన్
3. బ్రిటన్, జపాన్, చైనా 4. జపాన్, బ్రిటన్, అమెరికా

**13. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1. డీ కోడింగ్ ద లీడర్ అనే పుస్తకాన్ని హైదరాబాద్ లో డిసెంబర్ 16 న ఆవిష్కరించడం జరిగింది

**ఇటీవల చైనా ఆవిష్కరించడం జరిగింది మరి అయితే ఈ నౌకయొక్కపొడవుఎంత?**
1. 234 మీటర్లు 2. 237 మీటర్లు
3. 243 మీటర్లు 4. 247 మీటర్లు

**19. ఆంధ్రప్రదేశ్లో 2020-21 సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరం నాటికి ధాన్యం సేకరణ ఎంత శాతం తగ్గిందని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ఇటీవల లోక్సభలో పేర్కొన్నారు?**
1. 51.30% 2. 51.36%
3. 36.50% 4. 36.51%

**20. కేంద్ర సాహితీ పురస్కారానికి ఎంపికైనటువంటి పతంజలి శాస్త్రి ఏ జిల్లాకు చెందినవారు?**
1. తూర్పుగోదావరి 2.ఏలూరు
3. గుంటూరు 4. పశ్చిమగోదావరి

**21. జాతీయ క్రీడా పురస్కారాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**



ప్రపంచంలో అతిపెద్ద నౌక పేరు ఏమిటి?

2. పెద్ది రాజారావు ఈ పుస్తకాన్ని రచించారు
3. ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు
4. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వం ఆలోచన విధానాన్ని పరిచయం చేసే ప్రయత్నంలో భాగంగా ఈ పుస్తకాన్ని రచించారు
1. 1,2,3 సరైనవి 2. 2,3,4 సరైనవి
3. 1,3,4 మాత్రమే 4. 1,2,4 మాత్రమే

**14. సింధు నాగరికత కాలంలో గుజరాత్ లోని కచ్లో ఉల్కాపాతం సంభవించిందని దానివల్ల రేగిన దుమ్ము ధూళి నాగరికత క్రమంగా అంతరించి పోవడానికి దారి తీసి ఉండవచ్చని ఇటీవల ఏ విశ్వవిద్యాలయా నికి చెందినభూగర్భ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు?**
1. కేరళ 2. గుజరాత్ 3. ఢిల్లీ 4. పంజాబ్

**15. భారతీయులు కనిపెట్టిన మొట్టమొదటి బిలం?**
1. లూనా 2. జిన్ 3. ఉల్కా 4. మార్

**16. మోదీ నవ సూత్రాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికానిది?**
1. నీటిపొదుపు- సంరక్షణ
2. శారీరక దృఢత్వం కలిగి ఉండడం
3. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం
4. సహజ వ్యవసాయ పద్ధతులు- చిరుధాన్యాల ఆవశ్యకత

**17. NSDP నివేదికకు సంబంధించి సరైన జతను గుర్తించండి?**
1. సిక్కిం తలసరి ఆదాయం- 5,19,694
2. హర్యానా తలసరి ఆదాయం-2,89,685
3. కర్ణాటక తలసరి ఆదాయం- 3,01,673
4. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం-2,19,517

**18. ప్రపంచంలో అతిపెద్ద విలాసవంతమైన నౌకను**

1. గణేష్ప్రభాకర్- ద్రోణచార్య అవార్డు
2. వినీత్కుమార్ శర్మ- ధ్యాన్చంద్జీవితకాల పురస్కారం
3. భాస్కరన్- ద్రోణచార్య అవార్డు
4. కవితసెల్వరాజ్- ధ్యాన్చంద్జీవితకాల పురస్కారం

**22. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) నివేదిక ప్రకారం ఏ ప్రాంతంలో పట్టభద్రుల నిరుద్యోగితా రేటు తక్కువగా కలదు?**
1. చండీగఢ్ 2. రాజస్థాన్
3. అండమాన్,నికోబార్దీవులు 4. ఒడిశా

**23. టెలి కమ్యూనికేషన్స్ బిల్ -2023ను లోక్సభ ఏ తేదీన ఆమోదించడం జరిగింది?**
1. డిసెంబర్ 20 2. డిసెంబర్21
3. డిసెంబర్12 4. డిసెంబర్18

**24. ప్రపంచ జనాభాలో ఎంత శాతం తుఫానుల తీవ్రతకు గురవుతున్నారు?**
1. 6-12% 2. 12-16%
3. 6-14% 4. 4-12%

**25. UAE లో నిర్వహించినటువంటి ఆసియా యూత్ చెస్ ఛాంపియన్షిప్ లో స్వర్ణ పతకం గెలిచినవారు?**
1. కీయనాపరిహార్ 2. తేజస్విని
3. శర్వాణిక 4. అధ్యరంగనాథన్

**26. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. CEC, EC బిల్లులకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.రాజ్యసభడిసెంబర్12 నఆమోదంతెలిపింది
2. లోక్సభలో విపక్ష నేత లేనిపక్షంలో అతిపెద్ద ప్రతి పక్ష పార్టీ నేతను ఎంపిక కమిటీలకు తీసుకుంటారు
3. తొలుత కేంద్ర న్యాయశాఖ మంత్రి నేతృత్వంలో సెర్చ్ కమిటీ జాబితాను రూపొందిస్తుంది
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**27. ప్రపంచంలో అతిపెద్ద నౌక ను చైనా ఆవిష్కరించడం జరిగింది ఈనౌక యొక్క పేరుఏమిటి?**
1. మోబిలెగసి 2. మోబిలెహార్
3. గ్యాంగ్జౌ. లెగసి 4. లెగసివార్

**28. రాష్ట్రప్రభుత్వం. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఇప్పటి వరకుఎన్నికోట్లు ఖర్చు చేయడం జరిగింది?**
1. 1,309 కోట్లు 2. 1,305 కోట్లు
3. 1, 3,04 కోట్లు 4. 1, 306 కోట్లు

**29. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాలి నాణ్యత సరిగ్గా లేకుంటే అక్కడ పనిచేసే వారి సృజనా త్మక సామర్థ్యం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఇటీవల ఏ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది?**
1. సింగపూర్ 2. అమెరికా 3. ఇంగ్లాండ్ 4. చైనా

**30. "పోర్ట్రార్స్ఆఫ్ డెస్టిని"పుస్తకాన్ని రచించిన వారు?**
1.నరవణె 2.శరవనే 3. హరికిరణ్ 4.పెద్దిరామారావు

**31. చీఫ్ సెక్రటరీల మూడవ జాతీయ సదస్సును ఎక్కడ నిర్వహించనున్నారు?**
1. న్యూఢిల్లి 2. బెంగళూరు
3. హైదరాబాద్ 4. విశాఖపట్నం

**32. లోక్సభలో టెలికాం బిల్లు -2023 ను ఏ తేదీన ప్రవేశ పెట్టడం జరిగింది?**
1. డిసెంబర్ 18 2. డిసెంబర్ 12
3. డిసెంబర్ 19 4. డిసెంబర్ 21

**33. ప్రస్తుతం కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రిగా ఈ క్రింది వారిలో ఎవరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు?**
1. శ్యామలాదేవి 2. అన్నపూర్ణాదేవి
3. స్మృతి ఇరానీ 4. శైలజనాథ్

**34. 2017-18 లోGSTR-3B రిటర్న్లు దాఖలు చేసిన వారు ఎంత శాతం కలరు?**
1. 68% 2. 90% 3. 78% 4. 50%

**35. సూరత్ విమానాశ్రయంలో గల కొత్త టర్మినల్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ తేదీన ప్రారంభించారు?**
1. డిసెంబర్ 17 2. డిసెంబర్ 18
3. డిసెంబర్ 15 4. డిసెంబర్ 19

**36.బోధి గయాలోఅంతర్జాతీయ సంఘం ఫోరం 2023 ను ఏ తేదీన ప్రారంభించారు?**
1. డిసెంబర్ 20 2. డిసెంబర్ 21
3. డిసెంబర్ 22 4. డిసెంబర్ 24

**37. సింధు నాగరికత ప్రాంతానికి ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉూనాకలదు?**
1. 200 2. 300 3. 150 4. 175

**38. విదేశీ పర్యటనల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా ఈ క్రింది ఏ దేశాన్ని సందర్శించడం జరిగింది?**
1. పూపువాన్యూగానియా 2. ఈజిప్ట్ 3. గ్రీస్ 4. చైనా

**39. కోవిడ్ 19 జేఎన్-1 ఉపరకం ఈ ఏడాది సెప్టెం బర్లో తొలిసారిగా ఏ దేశంలో వెలుగులోకి వచ్చింది?**
1. అమెరికా 2. చైనా 3. నేపాల్ 4. జర్మనీ

**40. ఇటీవల ఐరోపా ద్వీప దేశం మాల్టాకు చెందిన వాణిజ్యనౌక ఏ సముద్రంలో హైజాక్ గురైంది?**
1. పసిఫిక్ 2. ఎర్రసముద్రం
3. అరేబియాసముద్రం
4. హిందూమహాసముద్రం

**జవాబులు :**

1)3, 2)1, 3)4, 4)3, 5)2, 6)2, 7)1, 8)1, 9)2, 10)2, 11)4, 12)2, 13)3, 14)1, 15)1, 16)4, 17)3, 18)2, 19)2, 20)1, 21)3, 22)1, 23)1, 24)1, 25)1, 26)4, 27)1, 28)1, 29)1, 30)1 31)1, 32)1 33)2, 34)1, 35)1, 36)1, 37)1, 38)1, 39)1, 40)3



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC గ్రూప్-1, 2 JL, DL

## చిన్నతరహా పరిశ్రమలు



భారతదేశ ఎకానమీలో పరిశ్రమల రంగానికి చాలా కీలకమైన పాత్ర ఉంది. స్వాతంత్ర్యం తరువాత భారతప్రభుత్వం గ్రామీణ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ పారిశ్రామిక తీర్మానాన్ని ప్రకటించింది.

- స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్ అనే నినాదమును ప్రకటించింది.
- 2006 సం.నకు ముందు యస్‌యస్ఐ (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్) అని పిలిచేవారు.
- 2006 సం. తరువాత మైక్రో స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎమ్ఎస్ఎమ్ఇ) అని నూతన పేరుతో పిలుస్తున్నారు.
- భారతదేశ రాష్ట్ర పారిశ్రామిక పురోగతిలో ఎమ్ఎస్ఎమ్ఇ చాలా కీలకమైనది.
- ఆర్థిక సంస్కరణల తరువాత ఎమ్ఎస్ఎమ్ఇ చాలా తీవ్రంగా నష్టపోయింది.

**ఎమ్ఎస్ఎమ్ఇ వలన ప్రయోజనాలు -**

- తక్కువ పెట్టుబడి సులభంగా ప్రారంభించుట
- ఎక్కువ ఉద్యోగ అవకాశాల కల్పన
- ప్రాంతీయ అసమానతలు తగ్గించుట
- పారిశ్రామిక వికేంద్రీకరణ
- వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుట
- ఎగుమతులను ప్రోత్సహించుట.
- తక్కువ నైపుణ్యము కలవారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించుట.
- భారీ పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకు ఇతర ఉత్పత్తులు అందించును.
- మూలధన వనరులను పారిశ్రామిక పెట్టుబడులుగా మార్చుట.
- పారిశ్రామిక యాజమాన్య సామర్థ్యం పెంచుటకు సహకరించును.

**ఎమ్ఎస్ఎమ్ఇ-ప్రాధాన్యత :**

- 2015 ఎకనామిక్ సర్వే ప్రకారం

దేశం ఎగుమతుల్లో 40% వాటా కలిగి ఉండుట.
పారిశ్రామిక ఉత్పత్తిలో 45% వాటా.
దేశవస్తుసేవల ఉత్పత్తుల్లో ఎమ్ఎస్ఎమ్ఇ వాటా 37.5%.
ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 8.05 కోట్లు జనాభా

**ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్ఎస్ఎమ్ఇ :**

- కేంద్రప్రభుత్వం గణాంక లెక్కల ప్రకారం 2005 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపరిశ్రమల ద్వారా సగటున 8.8% మంది ఉపాధి పొందుతున్నారు.
- రాష్ట్ర ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల వాటా 35% నుండి 40% వరకు ఉంది.
- ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమలు 3.5లక్షలు ఉంటాయని ఒక అంచనా. వీటిద్వారా 22 లక్షలు మంది ఉపాధి పొందుతున్నారు.
- చిన్నతరహా పరిశ్రమలు అధికంగా ఆగ్రో మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఉన్నాయి.
- 23% చిన్నతరహా పరిశ్రమలు ఈ రంగంలో ఉన్నాయి.
- రాష్ట్రంలో వ్యవసాయ సంబంధమైన పరిశ్రమలు కాకుండా ప్రజలకు అధికంగా ఉపాధి కల్పించేది చిన్నతరహా పరిశ్రమల రంగం.
- 2021-22 సంవత్సరంలో రాష్ట్రంలో 5907 చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించి 37604 మందికి ఉపాధిని అందిస్తున్నాయి.
- చిన్నతరహా పరిశ్రమలు వార్షిక వృద్ధి రేటు 15% సాధించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- పారిశ్రామిక ప్రగతి సాధించడంలో ఎమ్.ఎస్ఎమ్.ఇలు చాలా కీలక పాత్రను పోషిస్తున్నాయి.
- 2006 ఎమ్ఎస్ఎమ్ఇడి యాక్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎమ్ఎస్ఎమ్ఇ ఫెసిలిటేషన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.
- కౌన్సిల్ ముఖ్య ఉద్దేశ్యం ఎమ్ఎస్ఎమ్ఇలకు బాకీ పడిన మొండి బకాయిలను వసూలు చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకొనుట.
- ఎమ్ఎస్ఎమ్ఇల ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి.
- ఆదాయాలు అన్ని ప్రాంతాలలో సమానంగా పెరుగుతాయి.
- ప్రాంతీయ అసమానతలు పూర్తిగా తగ్గుతాయి.
- ఉపాధి కల్పనలో మరియు ఆర్థికాభివృద్ధి సాధించడంలో ఎమ్ఎస్ఎమ్ఇలకు ప్రథమస్థానం కలదు.
- రాష్ట్రప్రభుత్వం ఎమ్ఎస్ఎమ్ఇ పార్కులను కూడా అభివృద్ధి చేస్తున్నది.
- 2014-19లో రాష్ట్రంలో 37956 ఎమ్ఎస్ఎమ్ఇల ద్వారా 404939 మంది ఉపాధి పొందుతున్నారు.
- ఎమ్ఎస్ఎమ్ఇల ద్వారా పెట్టుబడుల విలువ 16206 కోట్లకు పెరిగింది.
- 2021-22లో ఎమ్ఎస్ఎమ్ఇల పెట్టుబడి 1762 కోట్లు. వీటిద్వారా 37604 మంది ఉపాధి పొందినారు.
- 2022-23లో రాష్ట్రంలో 55761 పరిశ్రమలను ఏర్పాటు చేసినారు. వీటిద్వారా 2.27 లక్షల మందికి ఉపాధి లభించింది.
- 2022-23 ఎమ్ఎస్ఎమ్ఇల యూనిట్ల పరంగా ర్యాంకులు ఇచ్చారు.
  - ర్యాంకు-1 ఏలూరు
  - ర్యాంకు-2 తిరుపతి
  - ర్యాంకు-3 విశాఖపట్నం
- 2022-23లో పెట్టుబడుల పరంగా ర్యాంకులు ఇచ్చారు.
  - ర్యాంకు-1 తిరుపతి
  - ర్యాంకు-2 అనకాపల్లి
  - ర్యాంకు-3 నెల్లూరు
- 2022-23 ఉపాధి పరంగా ర్యాంకులు :
  - ర్యాంకు-1 ఏలూరు
  - ర్యాంకు-2 అన్నమయ్య
  - ర్యాంకు-3 అనకాపల్లి

**చిన్నతరహా పరిశ్రమల బలాలు :**

- ఆర్థిక అసమానతలు తొలగిపోతాయి.
- ఎగుమతులలో పెరుగుదల ఉంటుంది.
- మూలధన పెట్టుబడి తక్కువగా ఉంటుంది.
- సరుకుల రవాణాలో మంచి అవకాశాలు ఉంటాయి.
- భారీ పరిశ్రమలకు, మధ్యతరహా పరిశ్రమలకు కావలసిన ముడిసరుకులు లభించును.
- ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించబడును.
- స్థానిక వనరుల వినియోగం సక్రమంగా జరుగుతుంది.
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి చాలా వేగవంతంగా జరుగుతుంది.

**చిన్నతరహా పరిశ్రమల బలహీనతలు :**

- కఠినమైన కార్మిక చర్యలు చేపట్టడం.
- తక్కువవడ్డీకి అవసరమైన ఋణాలను అందించలేకపోవడం
- కార్మికులకు యాజమాన్యానికి మధ్య వివాదాలు.
- ఉత్పత్తులకు సరైన మార్కెట్ సదుపాయాలు లేకపోవడం.
- యాజమాన్య నిర్వహణ లోపాలు ఉండటం.
- జిల్లా పరిశ్రమల సంస్థ మరియు ప్రభుత్వ పథకాలు విఫలమవటం.
- అధికంగా పన్నుల భారం వేయుట.
- పాతయంత్రాలు వాడకం ద్వారా ముడిసరుకుల వినియోగం పెరుగుట.
- అవస్థాపనా సౌకర్యాలలో వెనుకబడి ఉండడం.
- భారతదేశంలో ఖాయిలా పడ్డ చిన్న పరిశ్రమలశాతం 21% అయితే ఆంధ్రప్రదేశ్‌లో 27% ఉంది.
- ఆర్థిక సాంఘిక కార్యకలాపాలు సరిగా నిర్వహించలేకపోవుట.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ చర్యలు :**

- రాష్ట్రప్రభుత్వంతో పోల్చితే కేంద్రప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి చాలా చర్యలు చేపట్టింది. రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన పారిశ్రామిక పాలసీలో ఈ రంగానికి చాలా రాయితీలను ప్రకటించింది.

**కేంద్రప్రభుత్వ చర్యలు :**

- చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించుటకు కేంద్రప్రభుత్వం కొన్ని బోర్డులను ఏర్పాటు చేసింది.
  - అఖిల భారతచేతివృత్తుల బోర్డు - న్యూఢిల్లీ
  - చిన్నతరహా పరిశ్రమల బోర్డు - న్యూఢిల్లీ
  - గ్రామీణ పరిశ్రమల బోర్డు - న్యూఢిల్లీ
  - చేనేత పరిశ్రమల బోర్డు - న్యూఢిల్లీ
  - కొబ్బరిపీచు పరిశ్రమల బోర్డు - కొచ్చిన్
  - కేంద్రసిల్కు బోర్డు - బెంగుళూరు

**అఖిల భారత సంస్థలు :**


- 1954 యస్ఐడిఓ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) సహకారంతో చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేయుట
- ఎగుమతులు ప్రోత్సహించుటకు ప్రభుత్వానికి సలహాలు అందించుట.
- 1955-ఎన్‌యస్ఐసి (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్) కింద కార్యక్రమాలను నిర్వహించును.
- చిన్నతరహా పరిశ్రమలకు కావలసిన ఆర్థిక సాంకేతిక సహాయమును అందజేయుట.
- చిన్నతరహా సంస్థలు ఉత్పత్తి చేయు వస్తువులకు విక్రయ సదుపాయాలు కల్పించుట.
- ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులను కొనేలా చేయడం.
- చిన్నతరహా పరిశ్రమల శిక్షణా కేంద్రాల అభివృద్ధికి కృషి చేయుట.
- ఉత్పత్తి అయిన వస్తువులు దేశం మరియు విదేశాలలో అమ్మేందుకు సహకరించుట.
- అధికంగా పారిశ్రామిక క్షేత్రాలను నిర్మించుట.
- దిగుమతి అయిన యంత్రాలను చిన్నతరహా పరిశ్రమలకు పంపిణీ చేయుట
- చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమలతో అనుసంధానం చేసి వాటి అభివృద్ధికి కృషి చేయుట
- 1957చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం కెవిఐసి (ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్)ను ఏర్పాటు చేసారు.
- 1962లో జాతీయ స్థాయిలో ఎమ్ఎస్ఎమ్ఇల నైపుణ్యంలో భాగంగా శిక్షణ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సేవలు అందిస్తున్నారు.
- 1990 యస్ఐడిబిఐ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) లక్కో విత్త సదుపాయం లేదా ఋణ సదుపాయం అందించుటలో ప్రథమస్థాయిని చేరింది.
- 1993ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గౌహతి కేంద్రంగా ఏర్పాటు చేసారు.
- 2006లో ఎమ్ఎస్ఎమ్ఇ డెవలప్‌మెంట్ సెంటర్ పేరుతో కేరళలో ఒక శిక్షణా కేంద్రమును ప్రారంభించారు.

**ఇతర చర్యలు :**

- యస్‌యస్ఐ (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రివైజ్డ్ లిస్ట్) 1970 ప్రకారం 180 రకాల వస్తువులను ఈ లిస్టులో చేర్చి యస్‌యస్ఐలు మినహా మిగిలిన వాటిని ఉత్పత్తిలో చేర్చలేదు.
- 1978లో డిఐసి సెంటర్స్‌ని ఏర్పాటు చేసారు.

**కోశాపరమైన ప్రోత్సాహకాలు :**

- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పరిశ్రమ లకు కొన్ని కోశాపరమైన ప్రోత్సాహకాలను కల్పించారు.
- పెట్టుబడి రాయితీలు
- వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించిన పరిశ్రమలకు ఎక్కువ సబ్సిడీలు ద్వారా అభివృద్ధి జరుగును.
- నూతన పరిశ్రమలకు 5 సంవత్సరాల వరకు టాక్స్ మినహాయింపు ఇచ్చుట.
- న్యూక్లియస్ పరిశ్రమల పథకం
- పారిశ్రామిక కార్యకలాపాలు లేని ప్రాంతాలలో ఒక మౌళిక పరిశ్రమ స్థాపించి దానిచుట్టూ అనేక చిన్నపరిశ్రమలు అభివృద్ధి చేయు పథకం ప్రారంభించినది.
- చిన్న పరిశ్రమలు ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయుట ద్వారా పరిశ్రమల వృద్ధి జరిగింది.



Dr.M.Reddi Ramu,
Proffessor
Viswam Eng ineering College, Angallu

### తిరుమల తిరుపతి దేవస్థానంలో 78 డిగ్రీ, జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్

తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు శాశ్వత ప్రాతిపదికన తితిదే డిగ్రీ కాలేజీలు, ఓరియంటల్ కాలేజీల్లో డిగ్రీ లెక్చరర్లు, తితిదే జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 78 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. సంబంధిత స్పెషలైజేషన్‌లలో డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే హిందూ మతానికి చెందిన వారై ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 1, 2023 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.డిగ్రీ లెక్చరర్ పోస్టులు 49 వరకు ఉన్నాయి. సంబంధిత స్పెషలైజేషన్‌లో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నెట్/స్లెట్‌లో అర్హత సాధించి ఉండాలి.జూనియర్ లెక్చరర్ పోస్టులు మొత్తం 29 ఉన్నాయి. కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత స్పెషలైజేషన్‌లో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి.

సూర్య
బుధవారం 3 జనవరి 2024

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - భూకక్ష్య దీర్ఘవృత్తాకారంలో ఉన్నందున భూమి పరిహేళి స్థానంలో ఉన్నపుడు అధిక పరిమాణంలో సౌరశక్తి చేరుతుంది.
కారణం(ఆర్)-భూమిసూర్యునికి దగ్గరగా ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.
4. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.

**2. క్రింది వాటిని జతపరుచుము**

| ఉష్ణమాపకాలు | ప్రాంతాలు |
|---|---|
| 1. పైరో మీటర్ | ఎ. అత్యధిక ఉష్ణోగ్రత |
| 2. క్రయో మీటర్ | బి. అత్యల్ప ఉష్ణోగ్రత |
| 3. బర్డోలి ట్యూబ్ | సి. నావికులు ప్రయాణించే ప్రాంతాలు |
| 4. క్లినికల్ థర్మామీటర్ | డి. శరీర ఉష్ణోగ్రతలు |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**3. క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము**
ఎ. భూమివైపు ప్రసరించే సౌరవికిరణంలో కేవలం 1/2000 మిలియన్ వంతు మాత్రమే భూమి ఉపరితాలన్ని చేరుతుంది.
బి. సూర్యగోళము భూమి కంటే 1.3 మిలియన్ రెట్లు పెద్దది.
సి. సూర్యుని వ్యాసము భూమి వ్యాసం కంటే 109 రెట్లు ఎక్కువ.
డి. సౌర స్థిరాంకము 1.94 గ్రా.కాలరీలు / చ.సెం.మీ/ని॥
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**4. క్రింది వానిలో సరికాని జత ఏది?**

| అక్షాంశము | పగటికాలము |
|---|---|
| 1. 0 | 12 గంటలు |
| 2. 66 1/2 | 24 గంటలు |
| 3. 68 | 2 నెలలు |
| 4. 90 | 6 నెలలు |

**5. సౌర స్థిరాంకము అనగా ఏమి?**
1. సౌరశక్తి భూమి గ్రహించటం వల్ల
2. ఒక చ.సెం.మీ. భూమి ఒక నిమిషానికి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తి.
3. సూర్యుని నుండి వెలువడే ఉష్ణశక్తి
4. వాతావరణం గ్రహించే సౌరశక్తి.

**6. ఊర్ధ్వ ఉష్ణోగ్రత విలోమ ప్రక్రియ సంభవించే భౌగోళిక ప్రాంతాలలో సరికానిది ఏది?**
ఎ. పర్వత నదీ లోయ ప్రాంతాలు
బి. పారిశ్రామిక పట్టణ ప్రాంతాలు
సి. సముద్ర తీర ప్రాంతాలు
డి. భూమధ్య రేఖ ప్రాంతాలు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి , డి

**7. భూమి పై ఉష్ణ సంతులనం ఎలా నిర్వహించ బడుతుంది? సరైన అంశాన్ని గుర్తించండి.**
1. భూమి పైకి హ్రస్వ తరంగాల రూపంలో వచ్చే సౌర వికిరణం మరియు భూమి నుండి దీర్ఘ తరంగాల రూపంలో వెలువడే భూవికిరణాల వల్ల
2. సౌరశక్తిని భూమి గ్రహించడం వల్ల
3. సౌరశక్తిని ధూళి కణాలు శోషించుకోవటం వల్ల
4. భూమి పైకి వచ్చే సౌరశక్తి పరావర్తనం చెందడం


**8. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సౌరపుటాన్ని అధికంగానే గ్రహిస్తున్నప్పటికీ భూమధ్యరేఖ ప్రాంతాలు ఉప ఆయనరేఖ ప్రాంతాల కన్నా చల్లగా ఉండడానికి
కారణం (ఆర్) - ఆకాశం ఎప్పుడూ మేఘావృతమై ఉంటుంది.
1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**9. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. వాతావరణంలో మేఘాలు | ఎ. 25 యూనిట్‌లు |
| 2. వాతావరణంలో దుమ్ము, ధూళి | బి. 6 యూనిట్‌లు |
| 3. భూమి మీద మంచు ప్రాంతాలు | సి. 4 యూనిట్‌లు |
| 4. పరావర్తనం చెందించబడే సౌర వికిరణం | డి. 35 యూనిట్‌లు |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**10. సూర్యకిరణాలు భూమిని ఏరూపంలోచేరుకుంటాయి?**
1. దీర్ఘ తరంగాలు 2. అనుదైర్ఘ్య తరంగాలు
3. లఘు తరంగాలు 4. హ్రస్వ తరంగాలు




## సూర్యపుటం - ఉష్ణోగ్రత

**11. ఉష్ణోగ్రత విలోమ ప్రక్రియకు కావలసిన పరిస్థితులు**
ఎ. అతి శీతాకాలమై ఉండాలి
బి. దీర్ఘ రాత్రులై ఉండాలి
సి. గాలుల వేగం తక్కువగా ఉండాలి
డి. వాతావరణంలో తేమశాతం తక్కువగా ఉండాలి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి,డి

**12. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - భూ జల భాగాలు ఉష్ణోగ్రత విభిన్నంగా స్పందిస్తాయి.
కారణం (ఆర్) -నీటి విశిష్టోష్ణంతో పోలిస్తే భూభాగాల విశిష్టోష్ణం తక్కువ.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**13. భూమి యొక్క ఆల్బిడో ఎంత?**
1. 31% 2. 54% 3. 35% 4. 61%

**14. ఉష్ణోగ్రత 'విలోమం'కు సరైన అంశాన్ని ఎంచుకొనుము.**
1. ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం.
2. వాయు నిమజ్జనం కారణంగా ఉష్ణోగ్రతలో మార్పు రావడం
3. వాయు వ్యాకోచం వల్ల ఉష్ణోగ్రతలో హెచ్చు స్థాయిలో తగ్గడం.
4. ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రతలో ఏర్పడే పెరుగుదల.

**15. సమోష్ణోగ్రతా రేఖలు అనగా**
1. అక్షాంశాలకు సమాంతరంగా ఉండేవి
2. ఒకే ఉష్ణోగ్రత గల ప్రదేశాలను కలుపునవి
3. ఒకే గాలి వ్యాకోచం గల ప్రదేశాలు
4. రేఖాంశాలకు సమాంతరంగా ఉండేవి

**16. దైనిక ఉష్ణోగ్రతా వ్యత్యాసంకు సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఖండాంతర్గత ప్రాంతాలు సముద్రాల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వ్యత్యాసం ఉంటుంది.
బి. ఎత్తయిన ప్రాంతాలలో వాయుసాంద్రత తక్కువగా ఉంటుంది.
సి. ధృవ ప్రాంతాలు సూర్యపుటాన్ని ఎక్కువగా పరావర్తనం చెందించడం వలన తక్కువ వ్యత్యాసం
డి. ఎడారి ప్రాంతాలలో దైనిక ఉష్ణోగ్రత వ్యత్యాసం అన్ని ప్రాంతాల కన్నా ఎక్కువ.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**17. సముద్రాల కంటే భూ ద్రవ్యరాశులు త్వరగా వేడెక్కడానికి గల ప్రధాన కారణం?**
1. నీటి సాంద్రత, భూమి కంటే చాలా తక్కువగా ఉండడం.
2. భూమి మీద వృక్షాలు, సూర్యకాంతిని నేరుగా భూమి మీద పడకుఇడా నిరోధించడం.
3. నీటి విశిష్టోష్ణం కంటే భూమి విశిష్టోష్ణం చాలా తక్కువగా ఉండడం
4. జలాశయాల భాష్పీభవనం గాలి, తేమ చల్లబరచడం.

**18. సూర్యాస్తమయం తరువాత కూడా వాతావరణం కొంత వేడెక్కడానికి ప్రధాన కారణం**
1. ఆరోచరమైన సౌర వికిరణం వలన
2. అత్యధిక సంపీడన ఉష్ణం వలన
3. అల్పస్థాయి భౌమ వికిరణం వలన
4. భూమికి చెందిన రేడియోధార్మిక శక్తి వలన

**19. సాధారణ క్షీణతా క్రమం యొక్క అనువర్తనాలుకు సరియైన అంశాలను ఎంచుకొనుము.**
ఎ. ఎత్తయిన పర్వతాలలో మంచు ఏర్పడుతుంది.
బి. సాపేక్ష ఆర్ద్రత పెరిగి వర్షం పడటానికి కారణం
సి. శాశ్వత హిమ స్థిరరేఖ ఏర్పడును.
డి. వేసవి విడుదులు ఏర్పడును.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**20. సౌరపుటాన్ని ప్రభావితం చేసే అంశాలు ఏవి?**
1. సూర్యకిరణాల వాలు / పతన కోణం / సూర్యకిరణాలు వంగడం.
2. పగటి సమయంలో మార్పులు రావడం
3. భూమికి, సూర్యునికి మధ్యగల దూరం
4. పైవన్నీయు

**21. భూమి ఉపరితలం నుండి పైకి వెళ్ళే కొద్దీ ఉష్ణోగ్రతలకు సంబంధించి సరైన అంశాన్ని ఎంచుకోండి.**
ఎ. 1 కి.మీ.కు 6.4 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
బి. 165 మీ.కి 1డిగ్రీ సెం. చొప్పున తగ్గును.
సి. 303 మీ.లకు 1.8 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
డి. 1000 మీ.లకు 6.4 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ మరియు బి
3. ఎ,బి మరియు సి 4. బి మరియు సి

22. ముంబాయి-నాగ్‌పూర్ ఒకే అక్షాంశం మీద ఉన్నప్పటికీ బొంబాయిలో తక్కువ ఉష్ణోగ్రతకు కారణం
1. ఎత్తుగా ఉండడం వలన
2. సముద్ర సామిప్యం వలన
3. మేఘరహిత వాతావరణం వలన
4. ఖండాంత ప్రాంతం వలన

**23. భూగోళం యొక్క సగటు ఉష్ణోగ్రత**
1. 10 సెంటీ గ్రేడ్ 2. 20 డిగ్రీల సెంటీగ్రేడ్
3. 15 డిగ్రీల సెంటీగ్రేడ్ 4. 30 డిగ్రీల సెంటీగ్రేడ్

**24. క్రింది వాటిని జతపరుచుము**

| ఉష్ణోగ్రతలు | ప్రాంతాలు |
|---|---|
| 1. ప్రపంచంలో అత్యధిక | ఎ. రామగుండం |
| 2. భారత్‌లో అత్యధిక | బి. రెంటచింతల |
| 3. ఎ.పి.లో అత్యధిక | సి. జైసల్మేర్ |
| 4. తెలంగాణాలో అత్యధిక | డి. అజీజియా |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**25. భూమి, సముద్రాలు గ్రహించిన సౌరశక్తికి సంబంధించి అంశాలను ఎంచుకొనుము**
ఎ. వాతావరణం 64% సౌరశక్తిని విభిన్న ప్రక్రియల ద్వారా నష్టపోతుంది.
బి. ద్రవీభవన గుప్తోష్ణ ప్రక్రియ ద్వారా 23%
సి. వహన ప్రక్రియ ద్వారా 7%
డి. భూమి ఉపరితలం నేరుగా నష్టపోయేది 6%
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**26. ఉత్తరార్ధ గోళంలో అత్యంత వేడిగా ఉండే నెల ?**
1. జులై 2. జూన్ 3. మే 4. ఏప్రిల్

**27. క్రింది వాటిని జతపరుచుము**

| అత్యల్ప ఉష్ణోగ్రతలు | ప్రాంతాలు |
|---|---|
| 1. ఆంధ్రప్రదేశ్‌లో | ఎ. సీతాగొంది |
| 2. తెలంగాణాలో | బి. వోస్టక్ |
| 3. భారతదేశంలో | సి. లంబసింగి |
| 4. ప్రపంచంలో | డి. డ్రాస్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

**28. జైసల్మేర్, భోపాల్ ప్రాంతాలు ఒకే ఎత్తున, ఒకే అక్షాంశం మీద ఉన్నప్పటికీ జైసల్మేర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవడానికి కారణం**
1. సముద్ర సామీప్యం 2. మేఘరహిత వాతావరణం
3. ఖండాంతర్గత ప్రాంతం 4. గాలులు వ్యాకోచం.

**29. భూమి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తిని ఏమని పిలుస్తారు?**
1. సౌరశక్తి 2. సౌర వికిరణం
3. భూ వికిరణం 4. సూర్యపుటం

**30. భూమి ఏ ప్రక్రియ ద్వారా వేడెక్కుతుంది?**
1. భౌమ వికిరణం 2. సౌర వికిరణం
3. సూర్యపుటం 4. సౌరశక్తి

**జవాబులు :** 1)1, 2)2, 3)4, 4)3, 5)2, 6)4, 7)1, 8)3, 9)2, 10)4, 11)4, 12)1, 13)3, 14)4, 15)2, 16)4, 17)3, 18)1, 19)4, 20)4, 21)1, 22)2, 23)3, 24)2, 25)4, 26)1, 27)3, 28)2, 29)4, 30)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి…)

**11. ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (ఐజిఎమ్ఎస్‌వై) :**
దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 19 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసున్న గర్భిణీ మరియు పాలిచ్చే మహిళ లకు సహాయం చేయడానికి 2010లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద 6,000 రూపా యల నగదు, 3000 రూపాయల చొప్పున రెండు విడతలుగా అందిస్తారు. తర్వాత దీనిని ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకంలో విలీనం చేసారు.

**12. స్వావలంబన్ పెన్షన్ యోజన :**
అసంఘటిత రంగంలోని సీనియర్ సిటిజన్లను ఆర్థికంగా, సురక్షితంగా, స్వతంత్రంగా ఉండేలా చేయ డానికి రిటైర్డ్ లైఫ్ కోసం పొదుపు అలవాటును ప్రోత్స హించడానికి ఈ పథకాన్ని 2010లో ప్రారంభి చారు. ఈ పథకం కింద కనీస పెట్టుబడి సంవత్సరా నికి 1000 రూ.ల నుండి గరిష్టంగా 12,000 రూపా యలు చెల్లించాలి. లబ్ధిదారునికి 60 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత పెన్షన్ వర్తిస్తుంది.

**13. రాజీవ్ గాంధీ - సబల యోజన పథకం :**
కౌమార బాలికల సాధికారత కోసం, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1 ఏప్రిల్ 2011లో ఈ పథకాన్ని ప్రారంభించారు. 11 నుండి 18 ఏళ్ళ లోపు బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, లైంగిక ఆరోగ్యం, కుటుంబం మరియు పిల్లల సంరక్షణ గురించి అవగాహన కలిగించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**14. రాజీవ్ ఆవాస యోజన (ఆర్ఏవై) :**
ఈ పథకం జూన్ 2011లో అమల్లోకి వచ్చింది. పట్టణ పేదలకు గృహవసతి కల్పిస్తూ, భారతదేశాన్ని మురికివాడలు లేని దేశంగా మార్చడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ పథకం రెండు దశల్లో భాగంగా మొదట జూన్ 2011లో ప్రారంభించగా రెండవదశ పనులుఅమలు కాలం 2013-22గా నిర్ణయించారు.

**15. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్-ఎన్ఆర్ఎల్ఎమ్) :**
పేదరికాన్ని రూపు మాపడానికి 2011లో ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిపై దృష్టి సారించి పేదరికాన్ని నిర్మూలించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**32. 11వ ప్రణాళిక యొక్క ప్రధాన ఇతివృత్తం ఏమిటి?**
ఎ. సత్వర, సమ్మిళిత వృద్ధిని సాధించడం
బి. సమ్మిళిత వృద్ధి
సి. స్థిరమైన వృద్ధి డి. సమగ్ర వృద్ధి
సమాధానం : ఏ

**33. 11వ ప్రణాళికను ఎవరు రూపొందించారు?**
ఎ. రఘురామన్ రాజన్ బి. కె.సి. పంత్
సి. మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా
డి. మధు దండావతే
జవాబు : సి

**34. 11వ ప్రణాళిక లక్ష్య వృద్ధి రేటు, నమోదైన వృద్ధి రేటు కింది వానిలో**
ఎ. 9.5% & 8% బి. 9% & 8.1%
సి. 9% & 7.5% డి. 8.5% & 8%
జవాబు : బి

**35. సెకండరీ విద్యను ప్రోత్సహించడానికి ఏర్పాటైన 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
ఎ. 2007 బి. 2008 ఏప్రిల్
సి. 2009 డి. 2010 నవంబర్
జవాబు : సి

**36. ధనలక్ష్మీ పథకం ఏ ప్రణాళికలో ప్రారంభించారు?**
ఎ. 7వ ప్రణాళిక బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**37. భారతదేశపు ప్రత్యేక గుర్తింపు అథారిటీ మొదటి ఆధార్ కార్డును ఎపుడు రూపొందించింది?**
ఎ. 29, ఆగష్టు 2009 బి. 29, సెప్టెంబరు 2010
సి. 29 ఆగష్టు 2010 డి. 29 సెప్టెంబరు 2009
జవాబు : బి

**38. ఇందిరాగాంధీ జాతీయ వితంతువు ఫించను పథకం ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభమైనది?**
ఎ. 10వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**39. 11వ ప్రణాళికలో కింది ఏ రంగంపై అధిక వనరుల కేటాయింపు జరిగినది?**
ఎ. సాంఘిక సేవలు
బి. పరిశ్రమలు మరియు ఖనిజాలు
సి. సైన్స్ & టెక్నాలజీ
డి. వ్యవసాయం మరియు నీటిపారుదల
జవాబు : ఎ

# పన్నెండో పంచవర్ష ప్రణాళిక - కేటాయింపులు -లక్ష్యాలు

**పన్నెండో పంచవర్ష ప్రణాళిక (2012-17)**

| | |
|---|---|
| ప్రణాళిక వ్యవధి | : 2012-17 |
| ప్రణాళికా సంఘం అధ్యక్షులు | : మన్మోహన్ సింగ్, నరేంద్రమోడీ |
| ఉపాధ్యక్షులు | :మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా |
| ప్రణాళికా వ్యూహం | : ఎల్‌పిజీ నమూనా |
| వృద్ధిరేటు లక్ష్యం | : 8% |
| సాధించిన వృద్ధి రేటు | : 6.7% |
| ప్రణాళిక ప్రధాన థీమ్ | : సత్వర, సుస్థిర మరింత సమ్మిళిత వృద్ధి |
| అంచనా వ్యయం | : రూ. 80,50,153 కోట్లు |
| వాస్తవిక వ్యయం | : రూ. 76,69,807 కోట్లు |

**12వ ప్రణాళిక- కేటాయింపులు :**

❍ ఈ ప్రణాళికలో అత్యధికంగా 34.7% సామాజిక సేవలపై కేటాయించారు. శక్తివనరులపై 18.8%, రవాణా, సమాచారం పై 15.7% గ్రామీణాభివృద్ధి పై 6.0%, మరియు 5.5% నిధులను సాగునీటిపై కేటాయించారు.

**12వ ప్రణాళిక - ఇతర లక్ష్యాలు :**

1. వృద్ధి రేటు సామర్థ్యాన్ని 9 నుండి 10%కి పెంచడం
2. నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధి కల్పన
3. వ్యవసాయాభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల్లో మార్పు తేవడం
4. రవాణా సౌకర్యాలను విస్తరించడం
5. ఇంధన వనరులను పెంచడం
6. సాంకేతిక, నవకల్పనల వృద్ధి
7. మార్కెట్లో సామర్థ్యాన్ని పెంచడం
8. పర్యావరణ పరిరక్షణ
9. వ్యవసాయేతర రంగాల్లో 50 మిలియన్ల ఉద్యోగాల సృష్టి
10. పాఠశాల నమోదులో లింగ మరియు సామాజిక అంతరాలను తొలగించడం
11. 0-3 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో పోషకాహార లోపాన్ని తొలగించడం
12. అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం

**12వ ప్రణాళిక - వివిధ పథకాలు, కార్యక్రమాలు :**

**1. జాతీయ ఆరోగ్యమిషన్:** పోషకాహార లోపం సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో 2013లో జాతీయ ఆరోగ్య మిషన్‌ను ప్రారంభించారు.

**2. స్వచ్ఛ భారత్ మిషన్:** 2 అక్టోబరు 2014 స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ పథకం దేశంలోని అన్ని గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2 అక్టోబరు 2019 నాటికి దేశంలో 100 మిలియన్లకు పైగా మలవిసర్జన రహితంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించారు.

**3. మిషన్ ఇంద్రధనుష్ :** 25 డిసెంబరు 2014లో ఈ పథకాన్ని ప్రారంభించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు 12 రకాల ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ఉచిత వ్యాక్సిన్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం.

**4. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన :** ఈ పథకాన్ని 25 సెప్టెంబరు 2014లో ప్రారంభి చారు. ఈ పథకం జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో భాగం. 2022 నాటికి గ్రామీణ ప్రాంతా ల్లోని పేద యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యా లను పెంచి, ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం లక్ష్యంగా ఉంది.

**5. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన :** ఈ పథకం 2016లో ప్రారంభమైనది. పట్టణ ప్రాంతాల్లో సంవత్సరానికి 0.5 మిలియన్ల పేదలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ఆజీవిక్ స్థానంలో ఉంది. ఈ పథకం కింద ప్రభుత్వం రూ. 500 కోట్లు కేటాయించింది.

**6. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ :** ఈ పథకం కింద ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన పేరుతో 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి కొత్త ఉప పథకాన్ని ప్రవేశపెట్టింది.

**7. పడే భారత్ - బడే భారత్ :** ఇది సర్వశిక్షా అభియాన్ పరిధిలో అమలు చేయబడుతున్న దేశవ్యాప్త కార్యక్రమం. దీనిని 2014లో మానవవనరుల శాఖా మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారు. పాఠ్య ప్రణాళిక 1,2 తరగతులలో చదవడం, వ్రాయడం మరియు పిల్లల్లో గణిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం.

**8. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - (అర్బన్) :** ఈ పథకం 25 జూన్ 2015లో ప్రారంభించబడినది. పట్టణ గృహాలకు డిమాండ్ మరియు సరఫరా మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిన పథకం. 2022 నాటికి 2 కోట్ల ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రారంభించబడినది.

**9. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) :** గ్రామీణ ప్రాంతాల్లో 'అందరికీ ఇళ్ళు' అనే లక్ష్యాన్ని చేరుకో వటానికి అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2016లో ప్రారంభించారు. 2024 మార్చి నాటికి ప్రాథమిక సౌకర్యాలతో కూడిన 2.95 కోట్ల పక్కా గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**10. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన :** ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరిలో ఏర్పాటు చేసారు. ఇది పంట భీమా పథకం. పంటనష్టం జరిగినపుడు రైతులను ఆదుకోవటానికి ఏర్పాటు చేసిన పథకం.

**11. ప్రధానమంత్రి ఉజ్వల యోజన :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువున నివసిస్తున్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు ఈ పథకాన్ని 2016లో ఏర్పాటు చేసారు.

**12. సుకన్య సమృద్ధి యోజన పథకం :** సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతా భావం పోగొట్టేలక్ష్యంతో 2015 జనవరిలో 'బేటీ బచావో-బేటీ పడావో' పాలసీని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగానే సుకన్య సమృద్ధి యోజనను కూడా ప్రారంభించింది. 10 సం.ల లోపు వయసున్న ఆడ పిల్లల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. ఇది ఒక ప్రభుత్వ గ్యారెంటీ స్కీమ్. ఖచ్చితమైన రిటర్న్ ఉంటాయి. వార్షిక వడ్డీరేటు 8%, ఒక ఆర్థిక సంవత్సరంలో కనిష్టంగా రూ.250/-నుండి గరి ష్ఠంగా రూ. 1.5లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు అనగా నెలకు రూ. 12,500/-ల వరకు డిపాజిట్ చేయవచ్చు. 15 సం.ల పాటు ఇన్వెస్ట్ చేయాలి. మెచ్యూరిటీ కాలం 21 ఏళ్ళు. సెక్షన్ 80సి కింద ఆదాయ పన్ను మినహాయింపు ఉంటుంది.

**13. సంసద్ ఆదర్శ గ్రామ యోజన :** ఈ పథకం అక్టోబరు 11, 2014లో ప్రారంభించబడినది. ప్రతి పార్లమెంట్ సభ్యుడు సంవత్సరానికి ఒక గ్రామం చొప్పున దత్తత తీసుకుని అభివృద్ధి పరచడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. ప్రతీ పార్లమెంట్ సభ్యుడు 2024 నాటికి ఎనిమిది గ్రామాలను దత్తత తీసుకోవాలి.

**14. వనబంధు కళ్యాణ్ యోజన :** మానవ అభివృద్ధి సూచికలో గిరిజనులకు ఇతర వర్గాల మధ్య అంతరాన్ని తొలగించే లక్ష్యంతో ఈ పథకాన్ని 2014లో ప్రారంభించారు.

**15. స్కిల్ ఇండియా మిషన్ :** భారతీయ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా జులై 2015లో ప్రారంభించబడినది.

**16. స్టార్టప్ ఇండియా :** యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక వ్యాపార ఆలోచనలను వృద్ధి చేయడంలో ఆర్థిక సహాయం అందించడం కోసం జనవరి 16, 2016లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. స్టార్టప్ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను రాయితీలను, మూడు సంవత్సరాల పాటు ఆదాయపన్ను మినహాయింపులను ప్రభుత్వం ప్రకటించింది.

**17. స్టాండ్-అప్-ఇండియా పథకం :** ఉత్సాహవంతు లైన, ఔత్సాహిక యస్.సి., యస్.టి. మరియు మహిళలలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 5 ఏప్రిల్ 2016లో ఏర్పాటు చేసారు. ఎలాంటి పూరిటీ లేకుండా 10 లక్షల నుండి 2 కోట్ల రూపాయల వరకు రుణ సహాయం అందించబడుతుంది.

**18. ప్రధానమంత్రి మాతృవందన యోజన :** ఈ పథకం 1 జనవరి 2017 నుండి అమల్లోకి వచ్చింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు శిశువుల పోషకాహార మరియు ఆరోగ్య స్థితిని పెంపొందించడం ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. మెరుగైన పోషకాహార అవసరాలను తీర్చడానికి మరియు వేతన నష్టాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి నేరుగా రూ.5,000/-లను మూడు వాయిదాలలో గర్భిణీ స్త్రీలకు వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది.

**19. రాష్ట్రీయ వయోశ్రీ యోజన :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సీనియర్ సిటిజన్‌ల కోసం భౌతిక సహాయాన్ని మరియు సహాయక జీవన పరికరాలను అందించడా నికి ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2017లో ప్రారంభి చారు. పూర్తిగా కేంద్రప్రభుత్వంచే నిధులు సమకూర్చ బడతాయి. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు 'వయోవృద్ధుల సంక్షేమ నిధి' నుండి చెల్లించబడు తుంది. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్లకు వారి శారీరక వైకల్యాన్ని బట్టి కింది సహాయాలు మరియు సహాయక జీవన పరికరాలు అందించ బడతాయి.

1. వాకింగ్ కర్రలు (2) ఎల్బో క్రచెస్ (3) త్రిపాదలు / క్వాడ్ పాడ్లు (4) వినికిడి పరికరాలు (5) చక్రాల కుర్చీ (6) కృత్రిమ దంతాలు (7) కళ్ళద్దాలు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అంతర్జాతీయం

## డిసెంబర్ 25- 31

- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన రక్షణ మంత్రిని మార్చారు. చైనాలో పాత రక్షణ మంత్రి స్థానంలో డాంగ్ జున్ ను కొత్త రక్షణ మంత్రిగా నియమించారు. ఇప్పటి వరకు చైనా నేవీ చీఫ్‌గా ఉన్న ఆయనను చైనా రక్షణ మంత్రిగా నియమించారు.
- పాకిస్తాన్ నేషనల్ ఎలక్షన్స్‌లో పోటీ చేయాలనుకున్న మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు చుక్కెదురైంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన దాఖలు చేసిన రెండు నామినేషన్లను ఎన్నికల సంఘం తిరస్కరించింది.
- దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. ఇకపై పొరుగు దేశంతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండబోవని , ఒక వేళ అమెరికా, ద.కొరియాలు యుద్ధానికి ప్రయత్నిస్తే.. అణ్వాయుధాల వినియోగానికి వెనుకాడబోం, మనల్ని ప్రధాన శత్రువుగా ప్రకటించి.. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవకాశం కోసం చూస్తున్న వారితో ఎటువంటి సంబంధాలు కొనసాగించం' అని స్పష్టం చేశారు.
- నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే రేప్ కేసులో దోషిగా తేలాడు.
- ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడోసారి 2వేల పరుగులు స్కోర్ చేసి అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.
- అంతర్జాతీయ క్రికెట్‌లో ఆసీస్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో పాంటింగ్, వార్నర్, స్టీవ్ వా, అలెన్ బోర్డర్ (1,768), మైకెల్ క్లార్క్ (17,112)లు టాప్-5 లో ఉన్నారు. యాక్టివ్ ప్లేయర్లలో మాత్రం వార్నర్ తర్వాతి స్థానం స్టీవ్ స్మిత్‌దే.. ఈ ఆసీస్ మాజీ సారథి, అంతర్జాతీయ క్రికెట్‌లో 15,857 పరుగులు చేశాడు.
- పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ప్రముఖ శారద ఆలయం పరిసరాలను పాకిస్థాన్ సైన్యం ఆక్రమించిందని సేవ్ శారద కమిటీ (ఎస్ఎస్‌సీ) వ్యవస్థాపకుడు రవీంద్ర పండిత చెప్పారు. ఆ స్థలంలో కాఫీ హౌంని కూడా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.
- పసిఫిక్ సముద్రంలోని కిరిబాటి దీవి ప్రజలు అందరికంటే ముందుగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. భారతీయ కాలమాన ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే వాళ్లకు న్యూఇయర్ మొదలైంది. కిరిబాటి దీవి తర్వాత న్యూజిలాండ్ కూడా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. భారతీయ కాలమాన ప్రకారం 4.30 గంటలకు వాళ్లకు కొత్త సంవత్సరం మొదలయ్యింది.
- ఈ ఏడాది ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరిగిందని, జనవరి 1 నాటికి అది 800 కోట్లకు చేరుకుంటుందని యూఎస్ సెన్సస్ బ్యూరో వెల్లడించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధి రేటు 1 శాతం లోపేనని, అదే అమెరికాలో 0.53 శాతమని తెలిపింది.
- హెచ్-1బీ వీసా అప్లికేషన్ ప్రీమియం ప్రాసెసింగ్ రుసుమును 12 శాతం పెంచుతూ యూఎస్ సిటిజెన్‌షిప్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) నిర్ణయం తీసుకుంది.
- పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ బరిలోకి దిగుతున్నది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ బునేర్ జిల్లాలోని జనరల్ స్థానమైన పీకే-25 నుంచి డాక్టర్ సవీరా పర్కార్ పోటీ చేస్తున్నారు. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు.
- కాలిఫోర్నియాలోని స్వామి నారాయణ్ ఆలయంపై జరిగిన దాడిని అమెరికా విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది.
- అమైనోసియానైన్ అణువులను ఉపయోగించి క్యాన్సర్ కణాలను తొలగించే కొత్త పద్ధతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు.
- 19వ ఆసియా గేమ్స్‌లో పతకంతో వార్తల్లో నిలిచిన భారత యువకెరటం అనహత్ సింగ్ అండర్-19 అమ్మాయిల జూనియర్ ఓపెన్ స్క్వాష్ పోటీల్లో విజేతగా నిలిచింది. స్కాంట్లాండ్ వేదికగా జరిగిన ఫైనల్లో అనహత్ రాబిన్ మెక్ అల్‌పైన్‌ను ఓడించింది.
- క్రిమికీటకాలు, పక్షులు, జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధుల్లో నూతనంగా మరొకటి చేరింది. దీనిని 'జోంబీ డీర్' వ్యాధిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.
- గత కొద్ది రోజులుగా ఎర్రసముద్రంలో రవాణా నౌకలపై దాడులు చేస్తున్న హౌతీ రెబల్స్‌కు ఎదురు దెబ్బ తగిలింది. అమెరికా నౌకాదళం జరిపిన హెలికాప్టర్ల దాడిలో 10 మంది హౌతీలు హతమయ్యారు.
- భారత్ వ్యతిరేక ప్రచారం చేపడుతున్నందుకు తెహ్రీక్-ఏ-హురియత్‌ను ప్రభుత్వం నిషేధించింది. జమ్మూ కశ్మీర్ వేర్పాటువాద నేత సయ్యద్ అలీ షా గిలానీ 2004లో తెహ్రీక్ ఏ హురియత్‌ను స్థాపించాడు.
- కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ లఖ్‌బీర్ సింగ్ లాండాను భారత కేంద్ర హోంశాఖ ఉగ్రవాదిగా ప్రకటించింది.






# వీక్లీ రౌండప్

# జాతీయం

## డిసెంబర్ 25- 31

- జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్(డబ్ల్యూఎఫ్ఐ) రోజు వారీ కార్యకలాపాల కోసం భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ) ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో భూపిందర్‌సింగ్ బాజ్వా, ఎమ్ఎమ్ సోమయ, మాజీ షట్లర్ మంజుష కన్వర్ ఉన్నారు.
- నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగరియ ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా నియమితులయ్యారు. రిత్విక్ రంజనమ్ పాండేను ఆర్థిక సంఘం సెక్రెటరీగా నియమించారు. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో తీసుకొచ్చిన నీతి ఆయోగ్‌కు తొలి ఛైర్మన్‌గా అరవింద్ పనగరియను 2015లో నియమించారు.
- అయోధ్యలో కొత్తగా నిర్మించిన 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధాని మోదీ డిసెంబరు 30న ప్రారంభించారు. అయోధ్యలో పునర్ నిర్మించిన అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు.
- రాముడు కేవలం హిందువులకే కాదని, ప్రపంచం మొత్తానికి చెందినవాడని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు.
- ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకానికి సంబంధించిన బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు.
- అస్సాంలోని మిలిటెంట్ సంస్థ 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం' (ఉల్ఫా)తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి ఒప్పందం చేసుకున్నాయి.
- జేడీయూ నూతన జాతీయ అధ్యక్షుడిగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు.
- ప్రముఖ తమిళ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ (71) కన్నుమూశారు.
- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కు తొలి మహిళా చీఫ్‌గా నీనా సింగ్ నియమితులయ్యారు.



- రానున్న 5 ఏళ్ల కాలంలో 50 శాటిలైట్లను నింగిలోకి పంపనున్నట్లు ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ స్పష్టం చేశారు. దేశ జియో ఇంటెలిజెన్స్ సామర్థ్యాలను పెంచడానికి ఈ శాటిలైట్లను ప్రయోగించనున్నట్లు వెల్లడించారు.
- భారత మాజీ నేవీ అధికారులు 8 మందికి విధించిన మరణ శిక్షను ఖతార్ కోర్టు రద్దు చేసింది.
- స్టెల్త్ గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్ 'ఐఎన్ఎస్ ఇంఫాల్' నేవీ అమ్ములపొదిలోకి చేరింది. దీని పొడవు 163 మీటర్లు. బరువు 7,400 టన్నులు.
- హిజాబ్ నిషేధం ఎత్తివేతపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కర్ణాటక హోం మంత్రి జీ పరమేశ్వర స్పష్టం చేశారు
- బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు బదులుగా పార్లమెంటు ఇటీవల ఆమోదించిన మూడు నేర బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య చట్టం చట్టాలుగా మారాయి. భారత శిక్షా స్మృతి, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ సాక్ష్యాధార చట్టం, 1872లకు బదులుగా వీటిని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.
- డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికవడంతో రెజ్లర్లు మరోసారి నిరసనకు దిగారు. వినేశ్ ఫోగట్ అర్జున, ఖేల్‌రత్న వెనక్కి ఇచ్చేసింది. వినేశ్ ప్రతిష్టాత్మక లారెస్ అవార్డుకు ఎంపికైన తొలి భారతీయ అథ్లెట్. వినేశ్ ప్రతిభను గుర్తిస్తూ 2016లో అర్జున అవార్డు, 2020లో మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్నా అవార్డుతో కేంద్రం సత్కరించింది.
- కొత్త సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలోనూ రాష్ట్ర గీతం పాడటం తప్పనిసరి చేస్తూ పశ్చిమబెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- ఇండియాలోనే అతి పొడవైన ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనవరి 12వ తేదీన ప్రారంభించబోతున్నారు.
- భారత్‌కు వస్తోన్న వాణిజ్య నౌకలపై ఇటీవల జరుగుతోన్న దాడులపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. నౌకలపై వరుస దాడుల నేపథ్యంలో సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ దాడులకు పాల్పడిన వారు ఎక్కడ దాక్కున్నా సముద్రం అడుగున ఉన్నా వేటాడి, పట్టుకుంటామని ఆయన హెచ్చరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన విశాఖపట్నం తరగతి యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ ఇంఫాల్'ను ముంబయిలో జలప్రవేశం చేయించిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.
- ఆధ్యాత్మిక నగరి అయోధ్య వేదికగా రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 30న ప్రారంభించారు. వీటిలో మొదటిది ఢిల్లీ - బీహార్‌లోని దర్భంగా మధ్య నడుస్తుంది. రెండోది మాల్దా (పశ్చిమ బెంగాల్), బెంగళూరు మధ్య నడుస్తుంది. వీటితో పాటు మరో 6 వందే భారత్ రైళ్లకు కూడా పచ్చ జెండా ఊపారు.

- బెంగళూరు వేదికగా జరుగుతున్న సౌత్‌జోన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర యువ స్విమ్మర్ శివానీ కర్రా బాలికల 100మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో 1:12:88సెకన్ల టైమింగ్‌తో పసిడి పతకాన్ని దక్కించుకుంది.
- న్యూఢిల్లీ వేదికగా జరిగిన 67వ జాతీయ స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అండర్-17 బాలుర టీమ్ కాంస్య పతకం సాధించింది.
- హుసేన్‌సాగర్ వేదికగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో యువ సెయిలర్ కొమరవెల్లి దీక్షిత అగ్రస్థానంలో నిలిచింది



- రానున్న దేశవాళీ సీజన్ రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టుకు యువ క్రికెటర్ తిలక్‌వర్మ నాయకత్వం వహించ బోతున్నాడు.
- ఇండోర్(మధ్యప్రదేశ్) వేదికగా జరిగిన ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ లిఫ్టర్లు వైష్ణవి మహిళల 84కిలోల విభాగంలో ఓవరాల్‌గా రజత పతకం దక్కించుకోగా, పురుషుల 83కిలోల కేటగిరీలో ఉదయ్ కుమార్ కాంస్య పతకం సాధించారు.
- అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడిగా టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- తెలంగాణ వ్యాప్తంగా అన్ని స్థాయి కోర్టుల్లో నిర్వహించిన లోక్‌అదాలత్‌లకు అనూహ్య స్పందన లభించింది. హైకోర్టు, జిల్లా కోర్టులు, ఇతర కోర్టుల్లో 39,24,107 కేసులు పరిష్కారం అయ్యాయి.

# రాష్ట్రీయం

- తెలంగాణ అడ్వకేట్ జనరల్‌గా హైకోర్టు సీనియర్ న్యాయవాది ఏ సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు.
- బ్రిటన్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీబీఈ (కమాండర్ ఆఫ్ ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్) అవార్డు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ కన్నెగంటి చంద్రకు దక్కింది. ఈ అవార్డు భారతదేశంలో పద్మ పురస్కారంతో సమానం.
- సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కింద గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.
- రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల ప్రాతిపదికన జిల్లాకు ఒక స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.
- 2024లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక 109వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగరం వేదిక కానున్నది.
- వరంగల్‌లోని భద్రకాళి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి అనంత మల్లయ్య శాస్త్రి శివైక్యం చెందారు
- విజయవాడ పుస్తక మహోత్సవం డిసెంబరు 28 నుంచి జనవరి 7 వరకు నిర్వహిస్తారు.
- కాగ్ నివేదిక ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రుణం 65,600.24 కోట్లు.
- భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన సరికొత్త రైలు 'అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్'కు ఆంధ్రప్రదేశ్‌లో 14 స్టాపులు కేటాయించారు. మాల్దా (పశ్చిమ బెంగాల్) - బెంగళూరు మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మొత్తం 32 స్టాపులు ఉండగా.. ఒక్క ఏపీలోనే 14 స్టేషన్లలో ఆగుతుండటం విశేషం.

